f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
20-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 292
పేజీలు : 10

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, సోమవారం, తిథి. అష్టమి ఉ.05.22 వరకు, నక్షత్రం: ధనిష్ట, సా:09.26 వరకు, వర్జ్యం: ఉ.04.12-05.43 వరకు, దుర్ముహూర్తం: మ.12.23-01.08 వరకు, రాహుకాలం: సా.07.50-09.14 వరకు


## చేజారిన ప్రపంచకప్!





వరల్డ్ కప్ 2023 ఫైనల్‌లో ఆస్ట్రేలియా ఆరోసారి కప్‌ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో స్వదేశంలో జరుగుతున్న వరల్ కప్‌పై అభిమానులతో పాటు.. ఇటు ఆటగాళ్లు కూడా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఉండి.. టైటిల్ మ్యాచ్‌లో ఓడిపోవడంతో టీమిండియా ఆటగాళ్లు కన్నీటిపర్యంతం అయ్యారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఉబికి వస్తున్న కన్నీటిని దాచుకునేందుకు తలదించుకుని మైదానం నుంచి బయటికి వచ్చేశాడు..

10

# ఆలోచించి ఓటేయాలి

### నాగర్ కర్నూల్ అభివృద్ధి బాధ్యత నాది..
### జిల్లా అవడమే కాదు జీవకళ వచ్చింది
### పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ ఎవడు తెచ్చిండు
### ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య..
### మన బతుకుదెరువు ముచ్చట : సీఎం కేసీఆర్




**నాగర్ కర్నూల్, నవంబర్ 19 (మనం న్యూస్):** ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య అని.. మన బతుకుదెరువు ముచ్చట.. అందుకే ఆలోచించి ఓటేయాలని చెబుతున్నానని సీఎం కేసీఆర్ అన్నారు. నాగర్ కర్నూల్లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. అఘూదంగా.. చిన్నాన్న చెప్పిండు.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేస్తే ధరణి పోతదని.. కరెంటు కాటగలుస్తది.. రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్. కాంగ్రెస్ పాలనలో మన ప్రాజెక్టులకు ఏం పేరు పెట్టారు. పాత మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టుల పేర్లు పెండింగ్ ప్రాజెక్టులు' అని పేరుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జిల్లా పేరే పెండింగ్ జిల్లా. మరి ఇవాళ ..మిగతా 2లో



### దేశంలోనే మహాచోర్ కేసీఆర్..
## బడాచోర్ గంగుల..

### బియ్యం టెండర్లలో గంగుల 13 వందల కోట్లు గోల్‌మాల్ చేశాడు..
### భూకబ్జాలు, కమీషన్ల దందాతో వేల కోట్లు దండుకున్నాడు..
### ప్రజల కోసం కొట్లాడితే నన్ను అవినీతి పరుడంటున్నాడు..
### డిసెంబర్ 3న కేసీఆర్ పవర్ కట్ కాబోతోంది
### కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, నవంబర్ 19 (మనం బ్యూరో):** దేశంలోనే మహాచోర్ కెసిఆర్.. బడాచోర్ గంగుల కమలాకర్... రైతులు పండించిన ధాన్యం అమ్మితే కోత పెట్టి కమీషన్లు తింటున్న రాబంధు గంగుల కమలాకర్... ప్రభుత్వం కొన్న వడ్లు, బియ్యం టెండర్లలో ఈ ఒక్క ఏడాది 13వందల కోట్ల రూపాయలు గోల్ మాల్ చేసి తెలంగాణను ముంచిన అవినీతిపరుడు గంగుల.. భూకబ్జాలు, గ్రానైట్ గుట్టలను మాయం చేసి కమీషన్లు దండుకున్న గంగుల నాపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు.. అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. కరీంనగర్ నియోజకవర్గంలోని చింతకుంటలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్ భారీగా హాజరైన జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి ..మిగతా 2లో



## కాళేశ్వరంపై నోరు విప్పని కేసీఆర్

### మిషన్ భగీరథ పథకం పూర్తిగా అవినీతిమయం
### ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన సంక్షేమాలను కోత కోసిన బిఆర్ఎస్
### ఆడబిడ్డ పెళ్లికి లక్ష కట్నం, తులం బంగారం ఇస్తాం
### ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
### ఎన్నికల ప్రచారానికి ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ సంఘీభావం

**మధిర, నవంబర్ 19 (మనం న్యూస్):** ప్రపంచంలోనే కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని అద్భుతంగా నిర్మించామని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ కుంగుబాటుపై ఎందుకు మాట్లాడటం లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఆదివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం సీతాపురం, పెద్ద వీరవెల్లి, జానకిపురం, చిన్న బీరవెల్లి, ..మిగతా 2లో



## నమ్మి ఓటు వేసి 10ఏళ్లు వెనక్కి పోయారు

### ధరణి ద్వారా రైతులను, ప్రజలను బిఆర్ఎస్ మోసం చేసింది
### కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగింది: ప్రియాంక గాంధీ

**ఆసిఫాబాద్, నవంబర్ 19 (మనం న్యూస్):** రెండుసార్లు నమ్మి బిఆర్ఎస్‌కు ఓటు వేసి 10ఏళ్లు వెనక్కి పోయారని అగ్రనేత ప్రియాంక గాంధీ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం గురించి కేసీఆర్ ఏమాత్రం ..మిగతా 2లో



## నియ్యత్ ఉంటేనే బర్కత్

### కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ భద్రం
### అసత్య ప్రచారాలకు ఆగం కావద్దు
### సద్ది తిన్న రేవు తలవాలె
### రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, నవంబర్ 19 (మనం ప్రతినిధి):** నిజాయితీ ఎంత ఉంటే మనిషికి అంత కలిసివస్తుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంచి పని చేసే వాళ్లకు ఎప్పుడూ మంచే జరుగుతుందని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఇప్పుడిప్పుడే ఎదుగుతోందని, తాగునీళ్లు, సాగునీళ్లు, రైతు సంక్షేమం గాడిలో, విద్య, వైద్యం గాడిలో పడిందని, రాబోయే రోజుల్లో సమగ్రాభివృద్ధికే ప్రాధాన్యత అన్నారు. ఆదివారంనాడు తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్ అంతా బిఆర్ఎస్‌కే మద్దతంటూ ప్రకటించారు. ఈ మేరకు హరీష్‌రావుకు మద్దతు పత్రాన్ని ..మిగతా 2లో

## మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి



### నిరంకుశ పాలనకు, ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న యుద్ధం
### తెచ్చుకున్న తెలంగాణలో భోగాన్ని అనుభవిస్తున్న కేసీఆర్ కుటుంబం
### బీఆర్ఎస్‌కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి..
### ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే యాదవులకు గొర్రెలు అందిస్తాం
### ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, నవంబర్ 19 (మనం న్యూస్):** నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న యుద్ధమని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, రాజుపేట, రాజుపేట బజార్,తాళ్లగడ్డ తండా, ఈశ్వరామాదారం, మద్దివారిగూడెం, మందడి నరసయ్య గూడెం, మంగలి తండా, బికారి తండా, భగత్ వీడు, సోమ్లా తండా, సీతల తండా, పాలేరు, భోజ్యా తండా, నాన్ తండా గ్రామాల్లో పొంగులేటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో బోగాన్ని అనుభవిస్తుంది కెసిఆర్ కుటుంబమేనన్నారు. రాష్ట్రాన్ని, ప్రజల సొమ్మును దోచుకొమని ఇవ్వలేదు కెసిఆర్‌కి అన్నారు. మీరందరు బచ్చాగాళ్ళు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150 సంవత్సరాలు అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్తాయి మీది కాదని విమర్శించారు. కట్టుక కట్టుక ఒక ప్రాజెక్ట్ కడితే ఒకటి కుంగిపోయింది, మరొకటి నెర్రెలు ఇచ్చింది, ఎందుకు కెసిఆర్‌ను కేంద్రం అరెస్ట్ చేయలేదు, బీఆర్ఎస్‌కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి లక్ష కోట్లల్లో మీకు వాటా ఇచ్చారా? అని ప్రశ్నించారు. మన కష్టాలు తీరాలంటే ..మిగతా 7లో

## వనమాను గెలిపించండి



### రాజకీయ చాణిక్యుడు వనమా.. గిరిజనేతరులకు పోడు పట్టాలిస్తాం
### అంబ సత్రం భూముల సమస్య పరిష్కరిస్తాం
### 1/70 సమస్య పరిష్కారానికి ఏదో ఒక దారి వెతుకుతాం
### సింగరేణిని మోడీ మింగేయాలని చూస్తున్నారు
### రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు సింగరేణి కోసం ఏనాడూ మాట్లాడలేదు
### సింగరేణి కార్మికులకు 711కోట్ల బోనస్ ఇచ్చిన ఘనత కేసిఆర్‌ది
### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించండి
### కొత్తగూడెం రోడ్ షోలో మంత్రి కేటీఆర్

వివరాలు.. 2లో

## కౌన్ బనేగా హుజురాబాద్ షా..?







### హుజురాబాద్‌లో వేడెక్కుతున్న రాజకీయాలు...
### పోటా పోటీగా నేతల మాటల యుద్ధం...
### అగ్ర నేతలతో నియోజకవర్గంలో రోడ్ షోలు, బహిరంగ సభలు

**జమ్మికుంట, నవంబర్ 19 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రసాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమం నాటి నుండి నేటి వరకు హుజురాబాద్ నియోజకవర్గం అంటేనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు నేటి తెలంగాణ రాష్ట్రంలోను ఒక ప్రత్యేక గుర్తింపు. ఉద్యమ సమయంలో హుజరాబాద్ నియోజకవర్గం నుండి ఉద్యమానికి ఊపిరిలోదిన ఎంతోమంది నాయకులు ఈ గడ్డ నుండి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కమలాపూర్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున నాడు ముద్దసాని దామోదర్ రెడ్డి కమలాపూర్ నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసి నేటి వరకు ఈ ప్రాంత ప్రజల మనసుల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహానాయకుడు. కానీ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న కాలం అది ..మిగతా 2లో




## ఖమ్మం అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

### మంత్రి పువ్వాడకు మాజీ మంత్రి తుమ్మల సవాల్
### ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరిస్తా
### ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల వెల్లడి

7

## ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు



### మార్నింగ్ వాకింగ్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
### గడపగడపకు కాంగ్రెస్ పథకాలు ప్రచారం చేయాలి

**హుజూర్‌నగర్, నవంబర్ 19 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల మానిఫ్యాస్టోను గడపగడపకు తీసుకెళ్ళాలని ఇవి ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలుగా ఉండి కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఎంపీ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ..మిగతా 2లో

### మంచిమాట

నిజాన్ని దాచడం అంటే భూమిలో విత్తనాన్ని దాచడమే. తగు సమయంలో విత్తనం భూమి పొరలు చీల్చుకుని మరీ మొక్కగా బయటపడుతుంది. నిజం కూడా ఏదో ఒకనాడు బయటపడి తన ఉనికి చాటుకుంటుంది.

శుభోదయం

## నియ్యత్ ఉంటేనే బర్కత్

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఒకనాడు సర్కారు బడులంటే కనీస సౌకర్యాలకు ఇబ్బంది పడేవారని, కానీ నేడు కార్పోరేట్‌కు ధీటుగా గురుకులాలను తీర్చిదిద్దామని, సీట్ల కోసం తమ వద్దకు ఏటా 500లకు పైగా విజ్ఞాపనలు వస్తున్నాయన్నారు. ఎవరైతే పరీక్ష బాగా రాస్తారో వారికే గురుకులాల్లో సీట్లు వస్తాయని, ఇప్పుడిప్పుడే విద్యా వ్యవస్థ గాడిలో పడిందని, ఒకనాడు 268 ఉన్న గురుకులాలు నేడు వేయికి చేరాయన్నారు. గురుకులాల్లో పదవ తరగతి పూర్తయి బయటకు వెళ్తే ఇబ్బంది పడుతారని, గురుకులాలను ఇంటర్మీడియట్‌కు అప్‌గ్రేడ్ చేశామని, రాబోయే రోజుల్లో డిగ్రీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. గురుకులాల్లో డిగ్రీ చదవడమంటే దాదాపు విద్యార్థుల జీవితం గాడిన పడినట్టే అన్నారు. ఎంసెట్, నీట్‌లలో నాణ్యమైన శిక్షణ ఇస్తున్నామని, ఫలితంగా 6652 మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లుగా తయారయ్యారన్నారు. విదేశాల్లో చదువుకుంటే రూ. 20 లక్షలు ఇస్తున్నామని, ఇప్పటి వరకు ఆరు వేల మందికి పైగా నిరుపేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఒక్కో విద్యార్థిపై ఏటా లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ సన్న బియ్యంతో అన్నం పెడుతున్నామన్నారు. సద్ది తిన్న రేవు తలవాలని పెద్దలంటారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న బిఆర్‌ఎస్‌కు అండగా ఉండాలన్నారు. గురుకులాలు బిసిలకు, మైనార్టీలకు ఉన్నాయని, అగ్రవర్ణ పేదలకూ కావాలనే డిమాండ్ పెరిగిందని, రాబోయే రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో అగ్రవర్ణ పేదల కోసం గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కనీస అవగాహన లేదని, వారి మేనిఫెస్టో చూస్తుంటే అసలు వారికి అవగాహన ఉందా అనే అనుమానం వస్తుందన్నారు. ఉచిత మోకాలి చిప్ప మార్పు శస్త్ర చికిత్సను ఉచితంగా చేస్తామని మేనిఫెస్టోలో చూస్తుంటే నవ్వొస్తుందని, బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎప్పటినుండో ఉచితంగా సర్జరీలు జరుగుతున్నాయన్నారు. పుట్టిన బిడ్డ తల్లి ఒడిలో ఎంత భద్రంగా ఉంటుందో, ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ చేతుల్లోనే అభివృద్ధి చెందుతుందన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను చూసి ఆందోళనకు గురి కావద్దని, ఎప్పటికప్పుడు అసత్యప్రచారాలను తిప్పికొడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఏం చేస్తుందో, ఏం చేసిందో మీకంటే బాగా తెలిసినవారెవరూ లేరని, మీరే బిఆర్‌ఎస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లనీ, రోజూ రెండు గంటలు ఎన్నికల నాటికి అప్పుడెట్లుండే,,, ఇపుడెట్లుందో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు , వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగయ్య, ప్రతినిధులు వెంకటేశ్వర్లు, చిట్యాల నర్సింలులు పాల్గొన్నారు.

**ప్రత్యేక గీతం విడుదల**

ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో హరీష్‌రావుకు మద్ధతుగా ప్రముఖ గాయకుడు రాహుల్‌సిప్లిగంజ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక గీతాన్ని మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీస్‌రావు మాట్లాడుతూ సిప్లిగంజ్ ఎంతో ప్రేమతో ప్రత్యేక పాటను రూపొందించడం సంతోషంగా ఉందని, రాహుల్‌కు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు బెల్లంకొండ వెంకట్, గుండు రవితేజ, పాల సందీప్, గట్టు నర్సింలు, రెబల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

(మొదటిపేజీ తరువాయి)

కలిసి పట్టణంలోని ఇందిరా చౌరస్తా నుండి మార్నింగ్ వాకింగ్ చేస్తూ చిరు వ్యాపారులను పలకరిస్తూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... 9సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీఆర్‌ఎస్ ఇస్తారని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అత్యధిక మెజార్టీతో గెలిచి అధికారం స్థాపిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు 100శాతం అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల అగడాలు మితిమీరిపోయాయని అవినీతి అక్రమాలు, ప్రభుత్వ ప్రైవేట్ భూముల కబ్జాలు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెరిగాయన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అవినీతి అక్రమాలను, దోచుకున్న ప్రజాధనాన్ని కక్కిస్తామన్నారు. శ్రీనగర్ కాలనీలో రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. మలిదశ ఉద్యమకారులకు 250గజాల ఇంటిస్థలం, భృతిని కల్పిస్తామన్నారు. అనంతరం గరిడేపల్లి మండలం కుతూబ్‌షాపురం గ్రామంలో రామాలయం, శివాలయం ధ్వజస్తంభ కార్యక్రమంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలో సాధరంగా ఆహ్వానించారు. నేరేడుచర్ల, పాలకీడు మండలాలలో సూడిగాలి పర్యటన చేసి నేరేడుచర్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ కందకూరి నర్సింహరావు, ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ జానీమియా, అల్లంపల్లి సాయికుమార్, మహబూబ్‌అలీ, జాన్‌మీయా వారి అనుచరులు నేరేడుచర్ల మండలానికి చెందిన మేరి రాజు ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఈడుపుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వెలిదండ సరితవీరారెడ్డి,వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్యయాదవ్, యడ్ల విజయ్, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, సీపీఐ నాయకులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, పాలకూరి బాబు, దేవరం మల్లిశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌన్ బనేగా హుజురాబాద్ షా..?

(మొదటిపేజీ తరువాయి)

అందుకు తగ్గట్టుగా తెలంగాణ ఉద్యమానికి రాష్ట్ర సాధనకు అవసరమయ్యే బలాన్ని చేకూర్చాలంటే ఉద్యమకారుడు ఎమ్మెల్యేగా గెలు పొందాలి అని భావించిన హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఉద్యమ నాయకుడు అయిన ఈటెల రాజేందర్‌ను ఎప్పుడు ఎన్నికలు వచ్చిన అత్యంత భారీ మెజార్టీతో గెలిపించారు. 2021వ సంవత్సరం లో ప్రభుత్వం నుండి బయటికి వచ్చిన ఈటెల రాజేందర్ బిజెపిలో చేరడంతో ఒక్కసారిగా హుజురాబాద్ రాజకీయాలలో పెను మార్పులు సంభవించాయి. అప్పటివరకు ఈటెల కంచుకోటగా నిలిచిన హుజురాబాద్ నియోజకవర్గంపై అధికార బిఆర్‌ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు కన్నేసి తమ మంది మార్బలంతో హుజురాబాద్ నియోజకవర్గంపై పట్టు సాధించాలని శాయ శక్తులు ఒడ్డాయి. కానీ ఆత్మగౌరవం పేరిట ఈటెల తన మార్కు రాజకీయాలను కనబరిస్తూ అధికార పార్టీ ధన ప్రవాహం, మద్యం ఏరులై పారించిన హుజురాబాద్ ఓటర్ మాత్రం ఈటలకే పెద్ద పీట వేసి హుజురాబాద్ నియోజకవర్గాన్ని ప్రపంచ యావానికపై 2021లో జరిగిన ఉప ఎన్నికను ప్రపంచంలోనే ఖరీదైన ఎన్నికగా అందరూ గుర్తించేలా చేశాయి.

**నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు నేతల యత్నాలు**

వివిధ పార్టీల నేతలు హుజురాబాద్ నియోజకవర్గంలో ఎలాగైనా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ గెలుపు బావుట ఎగురవేయాలనే దృఢ సంకల్పంతో ఉప ఎన్నిక ముగిసిన నాటి నుండి అనునిత్యం తమ పార్టీలను బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఎలాగైనా తమ కంచుకోటను తిరిగి చేజిక్కించుకోవాలని అధికార పార్టీ హైదరాబాదులోని నాయక గణానికి పార్టీలోని ఉన్నత పదవులను కట్టబెడుతూ హుజురాబాద్‌పై తమ పట్టును సాధించాలని ఈ ప్రాంత నాయకులైన బండ శ్రీనివాస్‌కు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా, కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి, ప్రభుత్వ విప్, హుజురాబాద్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పదవిని కట్టబెట్టింది. మరొక విద్యార్థి ఉద్యమ నాయకుడైన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి ఇచ్చి ఈ ప్రాంత ప్రజలలో తమ పార్టీని గడపగడపకు తీసుకు వెళ్లే విధంగా పావులు కదుపుతోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు, విద్యావేత్త వొడితల ప్రణవ్ బాబు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృత ప్రచారం చేస్తూ నియోజకవర్గంలో తన తాత వారసత్వాన్ని కొనసాగించేందుకు యత్నిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల మనసులు చూరగొనే విధంగా కాంగ్రెస్ పార్టీ తరపున వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్యన అనునిత్యం తిరుగుతూ తన మార్పు రాజకీయాలను కనబరుస్తూ యువతను ఆకట్టుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఇదే క్రమంలో ఎనిమిదవ సారి గెలిచి తనకు నియోజకవర్గంలో తిరుగులేదని నిరూపించేందుకు ఈటెల సైతం మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఈటెల సతీమణి జమునా రెడ్డిని రంగంలోకి దించి ముమ్మరంగా ప్రచారాలను కొనసాగిస్తున్నారు.

**ఆరోపణలు.. ప్రత్యరోపణలు**

హుజురాబాద్ నియోజకవర్గంలో తమ జెండా ఎగురవేయాలని ధృడ సంకల్పంతో నాయకగణం ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకుంటూ ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు సార్లు హుజురాబాద్‌లో గెలిచిన అధికార పార్టీ ఎలాగైనా ఈనెల 30వ తారీఖున నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ జెండా ఎగురవేయాలని చూస్తుండగా, ఎలాగైనా ఇందిరమ్మ రాజ్యం హుజురాబాదులో సాధించాలని కాంగ్రెస్ పార్టీ తన 40 ఏళ్ల కల సాకారం చేసుకునే దిశగా తాతహలాడుతుంది. ఎనిమిదవ సారి తనదే గెలుపు అనే ధీమాలో ఈటెల ఉన్నారు. అన్ని పార్టీల నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి కాళ్లకు బలపాలు కట్టుకుని నియోజకవర్గంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు .ఏది ఏమైనా ఓటరు మదిలో ఏముందో అంతిమంగా అధికారం ఎవరికి దాఖలు పడుతుందో ఆ దేవుడికే తెలియాలని .నియోజకవర్గ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

**జంపు జిలానీలతో తలలు పట్టుకుంటున్న నేతలు**

నిన్న మొన్నటి వరకు వెన్నంటి ఉన్న అనుచర గణం ఎప్పుడు ఏ పార్టీలోకి మారతారని నేతలు తలలు పట్టుకుంటున్నారు. మరి ముఖ్యంగా అధికార పార్టీలోని కొంతమంది ఉద్యమ నాయకులు ఇటీవల కాలంలో నామినేషన్ ముందు వేరే పార్టీలోకి చేరడం గమనార్హం. పార్టీలో సరైన గుర్తింపు లేక అభ్యర్థి ప్రవర్తన నచ్చక ఎన్నికల సమీపిస్తున్న వేళ ఉన్నత శ్రేణి నాయకులు ఒక పార్టీ నుండి వేరే పార్టీలోకి మారడంపై రాజకీయ విశ్లేషకులకు సైతం హుజురాబాద్ రాజకీయాలు అంతు చిక్కడం లేదని వాపోతున్నారు. తాము చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గెలుపు ఖాయమని బిఆర్‌ఎస్ ధీమా వ్యక్తం చేస్తుండగా, ప్రభుత్వ వైఫల్యాలు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వం పట్ల నిరుద్యోగుల్లో ఉన్న వ్యతిరేకత తమను గెలుపు బాటకు తీసుకెళ్తుందన్న భావనతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ఇప్పటికి ఏడు సార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలు మరోసారి తననే ఆశీర్వదించనున్నారన్న నమ్మకంతో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రచార సరళిని కొనసాగిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఎవరిని కనికరిస్తారో..? ఎవరిని విజేతగా నిలుపుతారో..? ఇక ఓటరు మహాశయునికే తెలియాలి.

# వనమాను గెలిపించండి

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 19 (మనంప్రతినిధి): రాజకీయ చాణిక్యుడు వనమా వెంకటేశ్వరరావు ఈ వయసులో కూడా నియోజకవర్గ అభివృద్ధితో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమంపైనే ఆయన తపన అని అటువంటి పెద్దాయనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కెటిఆర్ కోరారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. కొత్తగూడెం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం కొత్తగూడెం రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్తగూడానికే కీలక పాత్ర అని అందుకే తనకు కొత్తగూడెంపై ఎంతగానో ప్రేమ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో ఉద్యమంలా ఉవ్వెత్తున ఎగిసిపడుతూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి వనమాను అసెంబ్లీకి పంపించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు కేటీఆర్. గిరిజనేతరులకు సైతం ఎన్నికల అనంతరం పోడు పట్టాలు ఇస్తామని, అంబసత్రం భూముల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా 1/70 యాక్ట్ సమస్య పరిష్కారానికి కూడా ఏదో ఒక పరిష్కారాన్ని వెతుకుతామన్నారు. సింగరేణి సంస్థను ప్రధాని నరేంద్ర మోడీ మింగేయాలని చూస్తున్నారని, సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నప్పటికీ పార్లమెంట్ లో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు ఎవరు నోరు మెదపడం లేదన్నారు. అటువంటి బిజెపి కాంగ్రెస్‌లకు ఓటేస్తే సింగరేణి నిర్వీర్యం చేస్తారని విషయాన్ని సింగరేణి కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలు గుర్తించాలన్నారు. సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఏకైక వ్యక్తి సిఎం కేసీఆర్ అని కెసిఆర్‌తోనే సంస్థ మనుగడ ఉంధని ఉన్నారు. సింగరేణి కార్మికులకు711 కోట్ల రూపాయలను దసరా, దీపావళి బోనస్‌గా ఇవ్వడంతో పాటు లాబాల్లో 34శాతం వాటా ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి విషయాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి సంస్థ మనుగడ కోసం కొత్తగూడెంలో కారును గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చాక కేసీఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ప్రజలందరికీ తెలుసునని ఓట్లను నోట్లతో కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ శక్తులు డబ్బుల మూటలతో వస్తున్నారని వారి మాయమాటల్లో పడద్దని ఓటరకు సూచించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో చైతన్యంతో పాటు తెగ చూపాలని కల్లబొల్లి మాటలు చెప్పె వారి వలలో పడకుండా కార్పొరేట్ శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో కరెంటు సమస్య లేదని తాగునీటికి ఎక్కడ ఇబ్బంది రాలేదని, సాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఇంటింటికి అమలు చేస్తున్న ఘనత కెసిఆర్‌ది అన్నారు. మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.3000 రూపాయలను అందిస్తామన్నారు. రూ.400 ఉన్న గ్యాస్ ధరను మోడీ 1200 పెంచాడని రు.800లను కెసిఆర్ భరించి రు.400లకే గ్యాస్ నందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సిఆర్‌తోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బిసి బందు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని చాగాలంటే రాష్ట్రంలో కేసీఆర్‌తో పాటు గూడెంలో వనమాను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ రాకను పురస్కరించుకొని నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిమంది గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వాయిద్యాలు గిరిజన నృత్యాలు టపాసులు పేలుస్తూ కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ ద్వారా టిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు కేటీఆర్‌కు గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బిఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుతో పాటు ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవిఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై నోరు విప్పని కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

నారాయణపురం, రావి నూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఆంధ్రప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ హాజరై సంఘీభావం ప్రకటించి భట్టి విక్రమార్కను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భట్టి విక్రమార్క పర్యటించిన గ్రామాల్లో అడుగడుగున ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో వెల్కమ్ చెప్పి వీర తిలకం దిద్ది విజయభవాంటూ దీవించారు. పెద్ద ఎత్తున కదిలి వచ్చిన జనాలతో ఆయా గ్రామాలు జన సంద్రంగా మారాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఉద్దేశించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడారు. నోరు తెరిస్తే అద్భుత ప్రాజెక్ట్ అని గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం కుంగుబాటుపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఇప్పుడు నోరు విప్పకపోవడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరం నిర్మాణం పేరిట లక్ష కోట్లు బిఆర్‌ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిందని, అధికారంలోకి రాగానే కక్కిస్తామన్నారు. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం సుందిళ్ల ప్రాజెక్టులు కుంగిపోతున్నాయని, నీళ్ళను నింపడానికి ఆ ప్రాజెక్టులు పనికిరావని జాతీయ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారని దానిపై ఎందుకు విచారణకు కేసిఆర్ సిద్ధం కావడం లేదని నిలదీశారు. మిషన్ భగీరథ పేరిట బిఆర్‌ఎస్ పాలకులు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, ఈ పథకం కోసం ఖర్చు చేసిన 50వేల కోట్లు బిఆర్‌ఎస్ పాలకుల జేబుల్లోకి వెళ్ళాయని దుయ్యబట్టారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేసి ప్రజల ప్రభుత్వం తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. పది సంవత్సరాలుగా తెలంగాణ సంపదను టిఆర్‌ఎస్ పాలకులు దోపిడీ చేసినందునే ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన సంక్షేమాలకు సైతం కోత పెట్టారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంట్లో ఉన్న ఇద్దరికి పింఛన్ ఇస్తే.. ధనిక రాష్ట్రంలో ఒకరికి కోత కోసి ఒకరికి మాత్రం ఇస్తూ సంక్షేమంలో నెంబర్ వన్ అని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్, పాలిహౌస్, కూరగాయల పందిరిలో సాగు తోటలకు ప్రోత్సాహకంగా కాంగ్రెస్ ప్రభుత్వం 90శాతం సబ్సిడీ ఇవ్వగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం కోత విధించిందన్నారు. 9రకాల నిత్యవసర వస్తువులను టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎత్తివేసి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన ఘనతను దక్కించుకుందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇండ్లను ఎత్తివేసిన దుర్మార్గపు ప్రభుత్వాన్ని దంచుదాం, దించుదాం, ప్రజల సంపద ప్రజలకు పంచుదాం అని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని వెల్లడించారు కాంగ్రెస్‌ను గెలిపించుకుంటే ఆడపిల్ల పెళ్లికి లక్షా రూపాయలు, తులం బంగారం కానుకగా ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా, వైద్యం, పరిశ్రమలు, రోడ్లు, గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్స్, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్‌ను ఓడించడానికి బిజెపి బిఆర్‌ఎస్ ఎంఐఎం కుట్రః మస్తాన్ వలీ**

రాష్ట్ర ప్రతిపక్ష నేతగా ప్రజల గొంతుకగా కేసీఆర్ గుండెల్లో వణుకు పుట్టించిన నేత భట్టి విక్రమార్క ఎన్నికల్లో గెలవడం తెలంగాణ రాష్ట్రానికి అత్యంత అవసరమని ఆంధ్రప్రదేశ్ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ అన్నారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తధ్యమైనందున కేసీఆర్ వెన్నులో వణుకు పుట్టిస్తుందన్నారు.బిఆర్‌ఎస్ అవినీతి అక్రమాలు, బిజెపి మతోన్మాదం, ఎంఐఎం అవకాశవాద రాజకీయాలపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అలుపెరుగని పోరాటం చేసే శక్తిని ఇచ్చిన మధిర ప్రజలు ఎన్నికల్లో నాలుగో సారి ఆశీర్వదిస్తే కాబోయే ప్రభుత్వ ఏర్పాట్లు దిక్సూచిగా నిలుస్తాడని వివరించారు. తెలంగాణ వస్తే ప్రజలకు ఏమి రాకున్నాకెసిఆర్‌కు వెయ్యి ఎకరాలు, కేటీఆర్‌కు 400 ఎకరాలు, కవితమ్మకు వంద ఎకరాల ఫామ్ హౌస్‌లు వచ్చాయని దుయ్యబట్టారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అందర్నీ అరెస్టు చేసిన బిజెపి ప్రభుత్వం కేసీఆర్ కూతురు కవితను ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎంలు కలిసి కుట్రలు చేస్తున్నాయని, ఈ కుట్రలను ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, రాహుల్ ఈ దేశానికి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు గర్వించే విధంగా భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో మధిర ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## దేశంలోనే మహాచోర్ కేసీఆర్.. బడాచోర్ గంగుల..

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ అవినీతి పరుల జాబితాలో గూగుల్లో వెతికినా.. చాట్ జీపీటీని అడిగినా.. కేసీఆర్, గంగుల పేర్లే ఉంటాయన్నారు. ప్రజల సొమ్మును, గ్రానైట్ గుట్టలు, ఇసుకను.. ఎక్కడపడితే అక్కడ మెక్కిందెవరు..? రైతులు పండించిన ధాన్యం మీద కమీషన్లు తీసుకున్న కక్కుర్తి లీడర్లు ఎవరు..? అని ప్రశ్నించారు. రైతులను ముంచిన సొమ్ములో నీ వాటా ఎంత..? కేసీఆర్కు ముట్టజెప్పింది ఎంత..? అంటూ గంగులను ప్రశ్నించారు. కరీంనగర్‌లో రౌడీలు, గూండాల భయం జనానికి లేదని, ఉన్నదొకటే అధికార పార్టీ మాఫియా అని బండి వ్యాఖ్యానించారు. కరీంనగర్ పేరు చెపితే.. రాష్ట్రంలో ఎక్కడ అడిగినా ఛీ కొట్టే పరిస్థితి ఉందని, కమీషన్లు, కరెప్షన్ కింగ్ గంగుల కమలాకర్ వల్లనే ఈ దుస్థితి దాపురించిందని విమర్శించారు. కరీంనగర్‌లో ఏం పని చేయాలన్నా, ఇక్కడి సామాన్యుడు బతికి బట్టకట్టాలన్నా, ప్రతి పనికి రేటు కట్టి పైసలు ముట్టజెప్పే దుర్మార్గమైన సంస్కృతిని తెచ్చారని ఆరోపించారు.

## నమ్మి ఓటు వేసి 10ఏళ్లు వెనక్కి పోయారు

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచించడం లేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అమరవీరుల ఆకాంక్షలు నెరవేడం లేదన్నారు. ఆసిఫాబాద్ ప్రజలకు బిఆర్‌ఎస్ ఏం చేసిందో చెప్పాలని.. ధరణి ద్వారా రైతులను, ప్రజలను బిఆర్‌ఎస్ మోసం చేసిందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను మించిన వారు లేరని ఆమె చెప్పారు. ఒకసారి ఎన్నికల్లో ఇందిరా గాంధీ కూడా ఓడిపోయారని.. అయితే, ఆమెను ఓడించినప్పుడు ప్రజలు తప్పు చేశారని ఇందిరా గాంధీ అనలేదని, తాను తప్పు చేసి ఉంటే క్షమించాలని మాత్రమే ప్రజలను కోరారన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అవినీతికి పాల్పడుతూ.. తెలంగాణను అప్పులపాలు చేసింది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. ఈ ఎన్నికల్లో కెసిఆర్‌కు ఓటమి తప్పదని చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పరీక్ష తేదీలు, ఫలితాల ప్రకటన తేదీలతో జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు అప్పుల పాలయ్యారని కాంగ్రెస్ వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు దర ఇస్తామని చెప్పారు. ప్రజలకు జవాబుదారిగా ఉన్న నేతలను ఎన్నుకొండని ఆత్మపరిశీలన చేసుకుని ఓటు వేయండని ప్రియాంక గాంధీ తెలిపారు.

## ఆలోచించి ఓటేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎలా నీళ్లు వస్తున్నయ్. 30 ఏళ్లు పండవెట్టిన కల్వకుర్తి స్కీమ్ ఎలా తయారై నీళ్లు వస్తున్నయ్? ఇవాళ ఏ డాంబర్ రోడ్డు మీద చూసినా వడ్ల కుప్పలే ఎండపోసి ఉన్నయ్. ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే. తెలంగాణ 3కోట్ల ధాన్యం పండిస్తున్నది. కాంగ్రెస్ రాజ్యంలో మనకు ఏం పేరు పెట్టారు. మీది బ్యాక్వర్డ్ ఏరియా.. వడ్లు పండయ్.. పంటలు పండియ్యరాదు.. తెలివి లేదు.. వెనుకపడ్డరు అని మాట్లాడారు. వెనుకపడ్డరని ఆ సన్నాసులు మాట్లాడిన్రు. మరి మూడుకోట్ల టన్నుల వడ్లు ఎక్కడికెలి వచ్చినయ్. ఎట్ల పండినయ్. చేసేటోడు ఉండే అయితది. మళ్లీ కాంగ్రెస్ను నమ్ముకొనిపోతే వైకుంఠ ఆటలో పెద్దపాము మింగినట్లయితది. ధరణి తీసివేస్తే నష్టపోయేది రైతులే. మళ్లీ పైరవీకారులు వస్తరు. కడుపులో సల్ల కదలకుండా, మీ ఇండ్లకేలి అడుగుబయటపెట్టకుండా మీకు నీళ్లు వస్తున్నయ్' అన్నారు. 'తెలంగాణ కోసం దీక్ష చేసి పాణంపోయేదాక.. పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ ఎవడు తెచ్చిండు ? మీ ప్రతి ఇంటికి నల్లా నీరు తెచ్చింది ఎవరు? 'ఎనకటికి ఏవడో అన్నడట.. మీరంతా వంటలు వండిపెట్టండి.. నేను యాళ్లకు వచ్చి వడ్డిస్త అని అన్నడట'. ఈ యేషం గట్లనే ఉన్నది. ఇన్నేళ్లు తిప్పలు పడి చేస్తే.. కిందమీదపడి తొవ్వకచ్చినం. మొఖాలు తెల్లపడుతున్నయ్. రైతుల అప్పులు తీరుతున్నయ్. సొంత పెట్టుబడి పెట్టుకునే స్థాయికి వస్తున్నరు. దీన్ని చెడగొట్టుకోవద్దు. 15-16 ఏళ్లు కొట్లాడి తెలంగాణ తెచ్చినవాడిగా క్షేమం కోరుత తప్ప చెడు జరగాలని కోరను. ఆలోచించకుండా ఓటు వేస్తే కిందిమీదయ్యే పరిస్థితి ఉంటది' అని హెచ్చరించారు. ఆ నాడు పాలమూరు ఎత్తిపోత పథకం లేదు. ప్రాజెక్టులను ఎండవెట్టి మనను అరిగోసపుచ్చుకున్నరు. తెలంగాణ వచ్చాకనే మళ్లీ జిల్లా అయ్యింది. జిల్లా అవడమే కాదు జీవకళ వచ్చింది' అన్నారు. 'పంటలు పండుతున్నయ్. మెడికల్ కాలేజీ వచ్చింది. చాలా ఇన్స్టిట్యూషన్ వచ్చినయ్. జనార్ధన్రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ కావాలని అడిగాడు. జనార్ధన్రెడ్డిని గెలిపిస్తే నెలరోజుల్లోనే జీవో ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. మొన్ననే పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం చేశాను. వట్టెం రిజర్వాయర్ నిండితే 40-50వేల ఎకరాలకు నాగర్ కర్నూల్లో నీరు వస్తుంది. ఆ నాడు పాలమూరు ఎత్తిపోత పథకం లేదు. ప్రాజెక్టులను ఎండవెట్టి మనను అరిగోసపుచ్చుకున్నరు. ఇవాళ మంచిగ నడిచే తెలంగాణను కాపాడుడనేది మీ చేతుల్లోనే ఉంది. మీరే కాపాడుకోవాలి. జనార్ధన్రెడ్డి ప్రజల కోసం కోరిన కోర్కెలను నెరవేర్చే బాధ్యత నాది. భారీ మెజారిటీతో గెలిపించండి.. నాగర్ కర్నూల్ అభివృద్ధి బాధ్యత నాది అని మనవి చేస్తున్న'నన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే బీజేపి కాంగ్రెస్‌ల ఆరాటం


- బిఆర్ఎస్ పాలనలో జీవనదిలా మారిన కూడవెల్లి వాగు
- అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి
- ఆయన సతీమణితో కలిసి ప్రచారంలో పాల్గొన్న జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ



మిరుదొడ్డి, నవంబర్ 19, మనం న్యూస్: బీజేపి, కాంగ్రెస్ నాయకులు వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని జెడ్పి ఛైర్‌పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ అన్నారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని అల్మాస్‌పూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, మాదన్నపేట, ఖాజీపూర్, బేగంపేట, రుద్రారం, భూంపల్లి, అక్బర్‌పేట గ్రామాల్లో దుబ్బాక అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఆయన సతీమణి కొత్త మంజులత, రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. దుబ్బాక నియోజకవర్గ రైతాంగానికి ఎల్లవేళలా సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి కూడవెల్లి వాగును జీవనదిలా ప్రవహించేలా చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని కొనియాడారు. కానీ బీజేపి, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ ఓట్లు దండుకోవడం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మళ్లీ ప్రజల వద్దకు ఓట్ల కోసం వస్తుంటే చాలా విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత, ప్రతి ఇంటికి తాగునీరు వంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపి నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంజుల నర్సింహారెడ్డి, కంచం యాదగిరి, పన్యాల వెంకట్‌రెడ్డి, మమత మధు, అనసూయ ప్రతాప్, భాగ్యలక్ష్మి, ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు బాల మల్లేశం గౌడ్, ఎంపిటిసి భాగ్య చిరంజీవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, బిఆర్ఎస్ నాయకులు లింగాల వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ, సురేష్ గౌడ్, కైలాస్‌తోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

- ఆలయంలో కార్తీక మాస శోభ



కొమురవెల్లి, నవంబర్ 19, మనం న్యూస్: ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా బాసిల్లుతున్న కోరమీసాల రాయుడు కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి కార్తీక మాసం సందర్భంగా ఆదివారం రోజున భక్తులు స్వామి వారి దర్శనానికి క్యూ లైన్‌లో వెళ్లి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలంకరణ చేశారు. పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపై ఉన్న రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నాయి ఆలయ వర్గాలు. ఈ కార్యక్రమంలో ఈఓ బాలాజీ, ఏఈఓలు వైరాగ్యం అంజయ్య, గంగపురం శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చకులు ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది, సార్ల విజయ్ కుమార్, నర్సింలు, బ్రామాండ్లపల్లి అంజయ్య, మాధవిపాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న వృద్దులు



దౌల్తాబాద్, నవంబర్ 19, మనం న్యూస్: ఈనెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 80 ఏళ్ల నిండిన వృద్ధులకు ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించింది. ఈ మేరకు దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన 28 వృద్ధులు, 14 మంది వికలాంగులు ఉండగా ఆదివారం 21 మంది ఎన్నికల అధికారుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా లింగరాజుపల్లి గ్రామంలో వికలాంగులు, వృద్ధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ముత్యంరెడ్డి చలువే

- బిఆర్ఎస్, బీజేపిలు ప్రజలను మోసం చేశాయి
- మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంపూర్ణాభివృద్ధి
- ప్రజలు ధర్మం వైపు నిలబడాలి
- కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి







దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 19, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందంటే కేవలం దివంగత నేత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి అని, వారి ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మండలంలోని రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, శిలాజీనగర్, వెంకటగిరి తండా, రామక్కపేట, మున్సిపల్ పరిధి లచ్చపేట, ధర్మాజీపేట వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దుబ్బాక నియోజకవర్గం పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం కేవలం ముత్యంరెడ్డి కట్టిన చెక్‌డ్యాములే అన్నారు. బూటకపు హామీలతో గెలిచిన బీజేపి, బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని శ్రీనివాస్‌రెడ్డిపేర్కొన్నారు. అదనపు టిఎంసి కాలువ నిర్మాణానికి భూ సేకరణ సమయంలో మాట ఇచ్చిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీని మోసం చేశాడని దుయ్యబట్టారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎమ్మెల్యే రఘునందన్‌రావు నెరవేర్చలేదని, ఆయనకు ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించారో సమదాధానం ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, పెండింగ్‌లో ఉన్న నిర్వాసితుల పరిహారాలు, అందించకుండా తాత్సారం చేస్తున్నారని, మల్లన్న సాగర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహాఅంటే 100 కోట్లు ఇచ్చేయండని చెప్పిన సీఎం కేసీఆర్ ఇంత వరకు వారికి న్యాయం చేయలేదని ఎద్దేవా చేశారు. గడీల పాలన పోవాలని, ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి ఏ ఒక్క హామీని బిఆర్ఎస్ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు రూ. 15 వేలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500ల చేయూత పథకం ద్వారా వృద్ధులకు, ఒంటరి మహిళలకు, బీడి కార్మికులకు అర్హులైన వారికి రూ. 4 వేల పింఛన్ అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సీ ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ల స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. పేద ప్రజకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ధర్మం వైపు నడుస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, ఆయా గ్రామాల కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో కొలువులు కూపన్‌లు నిల్

- క్వాటర్ దుకాణాలు మాత్రం ఫుల్
- ఓట్ల సమయంలో కొత్త పథకాలతో బిఆర్ఎస్ మాయ
- దుబ్బాకపై హరీష్‌రావుది కపట ప్రేమ
- కమలం పువ్వు గుర్తుకు ఓటేస్తే భవిష్యత్తు బంగారుమయం
- దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు





మిరుదొడ్డి, నవంబర్ 19, మనం న్యూస్: కొలువులు, కూపన్ కార్డులు ఇవ్వలేని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామగ్రామాన క్వాటర్ షాపులు మాత్రం ఏర్పాటు చేశాడని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు విమర్శించారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు బోనాలు, మంగళహారతులతో రఘునందన్‌రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బిసిబంధు, దళితబంధు పథకాల పేరుతో ఓట్లు దండుకోవడానికి వస్తున్న బిఆర్ఎస్ నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిన పాపాన పోలేదన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్లలో ఏఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్తూ ఓట్లు దండుకోవడానికి మళ్లీ కొత్త పథకాలను ప్రజల ముందు ఉంచడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటే అన్నారు. వైన్స్ టెండర్లపై ఉన్న చిత్తశుద్ధి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. సిద్దిపేట ఒక కన్ను, దబ్బాక ఒక కన్ను అనే హరీష్‌రావు సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. వారి పరిపాలన కాలంలోనే అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాన్ని ఎందుకు ప్రకటించలేదని ఎద్దేవా చేశారు. తాను గెలిచిన మూడేళ్లలో గ్రామాల అభివృద్ధికి కృషి చేయడంతోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రానికి కృషి చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. పేద ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్న సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్‌లని చెప్పి ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో బిసిబంధు, దళితబంధు, గృహలక్ష్మి పథకాల పేరుతో ప్రజల ముందుకు వచ్చి గ్రామానికి ఒకటో రెండో బిసిబంధు పథకం ఇచ్చి మేమిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూమంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించినట్లయితే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతవ్వ, బీజేపి జిల్లా నాయకులు మల్లన్నగారి బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణతోపాటు రుద్రారం బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



ములుగు, నవంబర్ 19, మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజున ములుగు మండలం కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యాదవులు సుమారు 30 మది మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జోగిని రవి, సర్పంచ్ బాలమల్లేష్ ఆధ్వర్యంలో ఎఫ్డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నాయని, కానీ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తూ బిఆర్ఎస్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ఈక ఆర్యక్రమంలో బక్క విష్ణు, అశోక్, బంటు, పురుషోత్తం, చింతల స్వామి, కొత్తూరు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి అంతం బీజేపి పంతం

- బిఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపాలె

ములుగు, నవంబర్ 19, మనం న్యూస్: రాష్ట్రంలో సాగుతున్న బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతం చేయడమే బీజేపి పార్టీ లక్ష్యమని బీజేపి మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున ములుగు మండలం చిలసాగర్ గ్రామంలో బీజేపి కార్యకర్తలతో కలిసి గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవదని, అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకే ఈటల రాజేందర్ గజ్వేల్‌కు వస్తున్నారన్నారు. కావున ప్రజలంతా ఈసారి ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గజ్వేల్‌కు హరీష్‌రావు

- కేసీఆర్‌కు మద్ధతుగా రోడ్ షో
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు



గజ్వేల్, నవంబర్ 19, మనం న్యూస్: గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కు మద్ధతుగా మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు నేడు గజ్వేల్‌కు రానున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నేడు గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంతంలో హరీష్‌రావు గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా నిర్వహించనున్న రోడ్ షోలో హాజరుకానున్నారని, ఇందుకు మండలంతోపాటు చుట్టుపక్కల మండలాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై రోడ్ షోను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అ దేవిధంగా ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌కు హ్యాట్రిక్ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఇందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషి చేయాలని, నేటి రోడ్ షోను విజయవంతం చేయాలన్నారు.

# ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

- తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం

జగదేవ్‌పూర్, నవంబర్ 19, మనం న్యూస్: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేసింది. కాంగ్రెస్ గజ్వేల్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డికి మద్ధతుగా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్‌లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కేసిరెడ్డి రవిందర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డికి మద్ధతుగా హస్తం గుర్తుకు తమ ఓటు వేసి అత్యధిక మెజార్టీతోగెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆర్షితులై ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని, ఆరు గ్యారంటీల ద్వారా ప్రజా సంక్షేమానికి పాటుపడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని, హస్తం గుర్తుకు ఓటేసి నర్సారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతరెడ్డి, మల్లారెడ్డి, తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1 , Declaration about Criminal Cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: Stalin Chilakabatthini and D.No.3-18, Madhira.
Name of political party: Independent .
Name of Election: General Election for Telangana State Assembly Legislative.
*Name of Constituency: 114-Madhira (SC) .
I Stalin Chilakabatthini (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal cases | | | Details about cases on conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1. | Principal Junior Civil Judge at Nandigama In Andra Pradesh | FIR.No.350/2022 in CC.No 2062/2022 and Pending | Sec 498A of IPC and Cruelty by husband and relative of husbabd | Not Applicable | Not Applicable |
| 2. | Addl. Junior Civil Judge at Gudiwada In Andra Pradesh | FIR.No.67/2021 in CC.No. 323/2021 and Pending | Sec 337 of IPC and Causing hurt by act endangering life and | Not Applicable | Not Applicable |

## తాండూరు ఎమ్మెల్యే ఇంట బర్త్‌డే సందడి..!

- ఘనంగా జైదేవ్ రెడ్డి జన్మదినం
- కుమారున్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు




వికారాబాద్, నవంబర్19, (మనం ప్రతినిధి): తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఇంట బర్త్ డే సందడి నెలకొంది. రోహిత్ రెడ్డి, ఆర్తీ రెడ్డిల కుమారుడు జైదేవ్ రెడ్డి 5వ జన్మదిన వేడుకలను ఆదివారం తాండూరు పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జైదేవ్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, తల్లి ఆర్తి రెడ్డిలు జైదేవ్ రెడ్డిని ఆశీర్వదించారు. అదేవిధంగా నాన్నమ్మ జెడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి, తాతయ్య విఠల్ రెడ్డిలతో పాటు కుటుంభీకులు జైదేవ్ రెడ్డిని సల్లంగా జీవించాలని దీవించారు. మరోవైపు సరిగ్గా ఐదేళ్ల కింద జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జైదేవ్ పుట్టిన రోజు ఎన్నికల నామినేషన్ ను సమర్పించారు. తాజాగా ఈ సారి ఎన్నికల్లో జైదేవ్ రెడ్డి 5 ఏండ్ల జన్మదినం జరుపుకోవడంతో వారి ఇంట బర్త్ డే సందడి ఏర్పడింది. గత విజయానికి సాక్షిగా నిలిచిన జైదేవ్ పుట్టిన రోజు ఈ సారి కూడా విజయానికి సాక్షిగా నిలుస్తుందని పైలెట్ ఫ్యామిలి అభిలాషించింది.

## తాండూరులో జనసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- పారదర్శక పాలనే లక్ష్యం : ఎన్.శంకర్ గౌడ్




వికారాబాద్, నవంబర్19, (మనం ప్రతినిధి): తాండూరులో జనసేన పార్టీ ఫుల్ జోష్ మీద ఉంది. బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నేమూరి శంకర్ గౌడ్ బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాండూరులో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని విలయమూన్ నుంచి ఇందిరానగర్, పాండురంగ స్వామి దేవాలయం, వీవీహెచ్ఎస్, మర్రిచెట్టు కూడలి, గాంధీ చౌక్, భద్రేశ్వర చౌక్, రైల్వే బ్రిడ్జి, బోనమ్మ గుడి, గ్రీన్ సిటీ కాలనీ, ప్లైవర్ బ్రిడ్జి, బస్టాండ్, ఇందిరా చౌరస్తా,భద్రేశ్వర చౌక్, రైల్వే బ్రిడ్జి, బోనమ్మ గుడి, గ్రీన్ సిటీ కాలనీ, ప్లైవర్ బ్రిడ్జి, బస్టాండ్, ఇందిరా చౌరస్తా, సాయిపూర్ మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బీజేపీ నేతలతో పాటు జనసేన నాయకులతో అభ్యర్థి నేమూరి శలకర్ గౌడ్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.స్వయంగా బైకులు నడిపి కార్యకర్తలు ఉత్తేజ పరిచారు. మరోవైపు ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ తాండూరులో అవినీతికి అస్కారం లేకుండా జనరంజక పాలన అందిస్తామన్నారు. ప్రధాని మోడి సంక్షేమ పథకాలు అందరికి అందించడంతో పాటు ప్రతి ఒక్కరికి పారదర్శక పాలన అందించడమే జనసేన లక్ష్యమన్నారు. ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్, కౌన్సిలర్ సాహు శ్రీలత, అసెంబ్లీ కన్వినర్ రజనీకాంత్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, జనసేన నాయకులు అవి పటేల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను నిట్టనిలువునా ముంచిన ఘనుడు కెసిఆర్

- బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్



నస్పూర్, నవంబర్ 19, (మనం న్యూస్): సింగరేణి సంస్థను నిట్టనిలువునా ముంచిన ఘనుడు కెసిఆర్ అని, సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ అనే పదం అని వినపడవద్దని పేర్కొంటూ ప్రైవేట్ పరం చేసిన ఘనుడు ఆయనే అని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆదివారం నస్పూర్ పట్టణంలో బిజెపి మంచిర్యాల అసెంబ్లీ అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి చేపట్టిన భారీ బైక్ ర్యాలీలో ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ వద్ద ఈటెల రాజేందర్ కు మంచిర్యాల అసెంబ్లీ అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి ఇతర బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ ద్వారా తెలంగాణ తల్లి విగ్రహం, షిర్కే సెంటర్, రాయల్ టాకీస్, చేపల మార్కెట్, సంగ మల్లయ్య పల్లె, శ్రీరామ్ పూర్ బస్ స్టాండ్ నుంచి సిసిసి కార్నర్ వద్ద ముగిసింది అనంతరం సీసీసీ కార్నర్ వద్ద ప్రజలను ఉద్దేశించి ఈటెల రాజేందర్ మాట్లాడారు బారాసపై నిప్పులు చెరిగారు. సింగరేణి సంస్థకు ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోతే సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క ఓటు కూడా కెసిఆర్ కు పడకుండా చేస్తామన్నారు. గత 60 ఎండ్ల పాలనలో పేదలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా పేదల సంక్షేమం అని భూటకపు మాయ మాటలతో మరొకసారి ప్రజలను మోసం చెయ్యాలని చూస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం చేసిందని , ఏ ఒక్క బీసీని ముఖ్యమంత్రి చేయని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బీసీ డిక్లరేషన్ అని డ్రామాలు చేస్తున్నదన్నారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఘనత ఒక్క బీజేపీ పార్టీకి ప్రధాని మోదీకి దక్కుతుందని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ప్రజల కోసం పోరడుతూ ఎప్పుడు ఎవరికీ ఏ కష్టం వచ్చిన నేను ఉన్న అంటూ నిరంతరం ప్రజలకు సేవ కార్యక్రమాలు చేస్తున్న రఘునాథ్ ను కమలం గుర్తుకు ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్టే అని అన్నారు. సకల జనుల కోసం పని చేసే బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వండి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. ముందుగా మంచిర్యాల పట్టణం బెల్లంపల్లి చౌరస్తా నుంచి కాషాయ కండువాలతో, తలపాగాలు దరించి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ తో సభ స్థలికి బయలుదేరారు.

# ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తా ..!

- కులవృత్తులకు అధిక ప్రాధాన్యత
- 40 చెరువులను తవ్వించేందుకు కృషి
- త్వరలోనే పండుగల్ల సాయన్న విగ్రహ ఏర్పాటు
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం





వికారాబాద్, నవంబర్19, (మనం ప్రతినిధి): ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తానని బిఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే పైలెల్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు ముదిరాజ్ ల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిందన్నారు.ముదిరాజ్ ల కుల వృత్తుల కోసం బడ్జెట్‌లో రూ. 1200 కోట్లు కె టాయించిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెరువులను తవ్వించారని, ప్రత్యేక వాహనాలను పంపిణీ చేశారని అన్నారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లు కీలకంగా ఉంటారని అన్నారు. తాండూరు గడ్డ ముదిరాజ్ లకు అడ్డగా నిలుస్తోందన్నారు. తాండూరులో ముదిరాజ్ ల కోసం ఎమ్మెల్యేగా 17 చెరువులను తవ్వించడం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే 40 చెరువులను తవ్వించేందుకు కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఇప్పటికే ఎక్కడా లేని విధంగా తాండూరులో 2 ఎకరాలలో రూ. 2 కోట్లతో బీసీ సమీకృత భవన్‌ను నిర్మించుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో ముదిరాజ్‌ల ఘనత కూడా ఉందన్నారు. ముదిరాజ్‌లు కోరిన విధంగా తాండూరులో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ భవనం నిర్మిస్తామని అన్నారు. అంతేకాకుండా తాండూరులో పండగుళ్ల సాయన్న విగ్రహాన్ని కూడా. ఏర్పాటు చేయిస్తామన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఎవ్వరికి న్యాయం చేయలేదని, పేదలకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హైదరాబాద్, మహబూబ్ నగర్ నియోజకవర్గాల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నేతలకు టికెట్ కేటాయించుకుండా అమ్ముకున్నారని విమర్శించారు.అదే తరహాలో తాండూరు టికెట్ ను ముక్కు మొహం తెలియని వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. తాండూరులో సేవ చేయని, మొక్క కూడా నాటని నేతకు గుణపాఠం. చెప్పారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే తాండూరులో ముదిరాజ్ లకు అండ దండలు అందిస్తానని అన్నారు. అంతకుముందు ముదిరాజ్ యువజన సంఘం నాయకులు ఎస్పీ రవీకాంత్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం సైకాలజిస్ట్ డా.లక్ష్మణ్ ఇచ్చిన ప్రసంగం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గోల్ మెన్ హైదరాబాద్ లాలుపేట్ లల్లూ ముదిరాజ్, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్. బీఆర్ఎస్ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ, మాజీ కౌన్సిలర్ అనురాధ, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘం తాండూరు అధ్యక్షులు ఆకుల రాములు ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షకూర్. ముదిరాజ్ సంఘం ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల కోసం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టిన ప్రజలు




యాలాల్, నవంబర్ 19, (మనం న్యూస్): యాలాల్ మండలం పరిధిలోఅగ్గనూర్, ఎన్కేపల్లి, పెర్కంపల్లి, పెర్కంపల్లి తాండ, మాల్ రెడ్డిపల్లి, జెక్కేపల్లి, ముకుందాపూర్ గ్రామానికి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో ఉన్న దళిత కుటుంబాలకు దళితబందు ఒక మోసం ఎన్నికల కోసం గృహలక్ష్మి, దళితబందు అందరికి ఇవ్వాలి.దళితబందు,గృహలక్ష్మి లబ్ధిదారులకు చేరాలంటే బిఆర్ఎస్ లబ్ధిదారులు బోరుమంటున్నారుప్రస్తుత ఎమ్మెల్యే ఈ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదు అన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదనే భయంతోనే నాపై లోకల్ నాన్ లోకల్ అనే అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు,కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల కోసం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలన్నీ బిఆర్ఎస్ కుటుంబల దక్కుతున్న అన్నారు,తెలంగాణ కోసం త్యాగాలు చేసింది విద్యార్థులు తెలంగాణా సకాలజనులు కాంగ్రెస్ పార్టీ కానీ నేడు భోగాలు అనుభవించేది మాత్రంబిఆర్ఎస్ నాయకులుపదవుల కోసం పంపకాల కోసం రాజకీయాలు చేసే వ్యక్తి ప్రస్తుత ఎమ్మెల్యే అని అన్నారుఎన్నికల వ్యవస్థను,రాజకీయాలను భ్రష్టుపట్టించింది బిఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ ఒక రేటు సర్పంచులకు ఒక రేటు అంటూ కొనుగోలు చేసి రాజకీయాలంటే కొనడం అమ్మడమే అంటున్నారు బిఆర్ఎస్ నాయకులు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కోట్లు ఇచ్చి కొనుగోలు చేసి రాజ్యాంగ వ్యవస్థలను రాజకీయ రంగాన్ని దిగజార్చింది సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారుతాండూరులో వేల కోట్లతో అభివృద్ధి అంటున్నారు ఇదే అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి లేదా అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అభివృద్ధి పేరుతో భారీ అవినీతికి పాల్పడి వేలకోట్ల రూపాయల అక్రమాసంపాదనతో అహంకారంతో మాట్లాడుతున్న రోహిత్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారు, రోహిత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది పిచ్చి ముదిరింది అన్నారు ఎమ్మెల్యే మానసికస్థితి తన చుట్టూ ఉన్న నాయకులే తనకు ఓటు వేసే పరిస్థితి లేదు వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ ఎన్నో ఆటుపోట్లను చవి చూసిందని ఏ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొగలిగే శక్తి సాంర్థ్యం, ప్రజాధారణ కార్యకర్తల బలం ఉండి నిలబడి గెలిచే పార్టీ కాంగ్రెస్ అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, మాజీ జడ్పీటీసీరాకేష్, మహారాజ్, యాలాల సొసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, పెర్కంపల్లి పండరినాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ అంజిలమ్మ, చంద్రశేఖర్‌చంద్రరెడ్డి, కె హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, మైపాల్ యాదవ్, మొగులప్ప ముకుందపూర్ సీనియర్ నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు,

## వైభవంగా సీతారాముల కళ్యాణం

- హనుమాన్ మందిర్‌పున నిర్మాణ మహోత్సవాలు





పెద్దేముల్, నవంబర్ 19, (మనం న్యూస్): పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ మందిర్ దేవాలయ పునర్ నిర్మాణ మహోత్సవాలు గత మూడు రోజుల నుంచి ఘనంగా నిర్వహించారు. గురు వారం కలశ పూజ, శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపణ కార్యక్రమంతో పాటు శనివారం గాజపూర్ గ్రామానికి చెందిన రేణుక నరేష్ దంపతులు మరియు హరీశ్వర్ రెడ్డి సంధ్య దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నరేష్ మాట్లాడుతూ మా గ్రామంలో సీతారాముల కళ్యాణం మా చేతుల మీదుగా చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు అలాగే హనుమాన్ మందిర్ ఆలయ పున నిర్మాణానికి నా వంతు కృషి చేశానన్నారు.ఈ సీత రాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సీత శ్రీరాముడు తోడుండాలని కోరుకుంటున్నానానీ తెలిపారు. సీతారాముల కళ్యాణ అనంతరం.రేణుక నరేష్ దంపతులు గ్రామస్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేను లోకల్ మళ్ళీ ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



బషీరాబాద్, నవంబర్ 19, (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండలం కొతల్లా పూర్ దామర్ చేడ్, అల్లాపూర్ నంద్యానాయక్ తండా, జమ్లా నాయక్ తండ, కొర్విచెడ్, బషీరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే ఉచిత విద్యుత్ ఉండదు కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఉండదు రైతు బీమా ఉండదు కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తారు పింఛని తొలగిస్తారు అందుకే అందరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు పరాయి వ్యక్తులను నమ్మి మోసపోవద్దు తాండూర్‌ను ఆగం చేయొద్దు రెండు సంవత్సరాల్లో 1670 కోట్లతో తాండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను బీఆర్ఎస్ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జరిగే పరిణామాలను వివరించారు. మరియు దామర్ చెడ్ గ్రామంలో వివిధ పార్టీల నుండి కార్యకర్తలు యువత, బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, నాయకులు బాష్కర్, నవల్గా శంకర్ రెడ్డి, సికిందర్ ఖాన్, గాంగ్వార్, రంగా రెడ్డి అశోక్ గౌతం, ఎంపిటిసి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, మునిందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, భీమ్ రెడ్డి,పాండురంగా రెడ్డి, భన్సిలాల్, వెంకట్ రెడ్డి, హరిసుధన్ రెడ్డి, శంకర్ నాయక్, సర్పంచులు నర్సి రెడ్డి, వీరారెడ్డి శివ డైరెక్టర్ నర్సిరెడ్డి ఎంపీటీసీ సురేష్ రవి శంకర్ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీ కార్యకర్తలు తదితులున్నారు.



## పరిగి మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం

- టీ. రామ్మోహన్ రెడ్డి



పరిగి, నవంబర్ 19, (మనం న్యూస్): పరిగి మండలము జాఫర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా అడుగడుగునా జన నిరాజనాలతో కొనసాగింది ప్రచార యాత్ర ఈ ప్రచార ఈ ప్రచార యాత్ర లో ముఖ్య అతిథులు గా కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ చరణ్ పటేల్ బీదర్ ఎమ్మెల్సీ అరవింద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంబడే అమలు చేస్తామని అన్నారు 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు

## గెలుపు ఆశీర్వాదం ఇవ్వండి

- ప్రచారంలో ఆకట్టుకున్న ఆర్తి రెడ్డి
- పట్టణంలో జోరుగా ప్రచారం



వికారాబాద్, నవంబర్19, (మనం ప్రతినిధి): తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి గెలుపు ఆశీర్వాదం ఇవ్వాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. ఆదివారం బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు పట్టణంలోని 6వ వార్డు, 22వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి పాల్గొని రోహిత్ రెడ్డి తరుపున ప్రచారం చేశారు. ఆయా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాలను పంచారు. ప్రచారంలో ఆర్తి రెడ్డి ముసలవ్వల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సర్కారు పథకాలను అందరికి అమలు చేస్తూ ఆదుకున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి గెలుపు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



మందమర్రి. నవంబర్ 19, (మనం న్యూస్): ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలను మాజీ సైనికులు, సింగరేణి సెక్యూరిటీ గార్డు రాజేష్ పిహ్వాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ భారతస్వాతంత్రం కోసం ఝాన్సీ లక్ష్మీబాయి అనేక పోరాటాలు చేశారని నాటి మహిళలకు ఉత్తేజాన్ని నింపి ఆంగ్లేయులపై పోరాటానికి సిద్ధం చేశారన్నారు. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పో షించిందని భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీకి రాణిగా ప్రసిద్ధికెక్కిందని తెలిపారు. భారతదేశం 'జోన్ ఆఫ్ ఆర్క్' గా ఆమె భారత దేశ చరిత్ర లో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచి పోయారని కొనియాడారు. నేటి విద్యార్థునిలు, యువత ఆమె ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపు చ్చారు. ఈ కార్యక్రమంలో రాణి పివ్వాల్ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి





సూర్యాపేట, నవంబర్ 19, మనం ప్రతినిధి: అయ్యప్ప దీక్ష వలన ఏకగ్రత, క్రమశిక్షణలతో పాటు ప్రశాంతమైన ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లోని శ్రీ ధర్మ శాస్త్ర అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ...... సన్మార్గంలో నడవడానికి అన్ని మాలల స్వాములు దోహదపడతారని, ప్రతి దీక్ష పనులలో అయ్యప్ప కొలువైతీరుతాడని, కులమతాలకు అతీతంగా అందరు ఒక్కటేనని తెలియజేశారు. అకుంఠిత దీక్షతో స్వాములు 41 రోజుల దీక్షలో ఉండటం అభినందనీయమని అన్నారు. చెప్పులు లేకుండా నడవడంతో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, ప్రతి ఒక్కరికి అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని కోరారు. ఆయన వెంట డా. ఊర రామ్మూర్తి యాదవ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి సంక్షేమాన్ని చూసి గెలిపించండి: మంత్రి

గత పదిసంవత్సరాలలో సూర్యాపేట నియోజకవర్గం రూపురేఖలు మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తేజా హై స్కూల్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఆ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మనం వేసే ప్రతి ఓటుతోనే గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. హైదారాబాద్ మూసి నీరు త్రాగిన పరిస్థితి గతంలో ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా ఇంటింటికి మిషన్‌భగీరథ ద్వారా మంచినీరును అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. స్వరాష్ట్రంలో 24 గం. విద్యుత్ అమలు అవుతుందని, ఏ రాష్ట్రంలోకూడా అమలు కావడంలేదని గుర్తు చేశారు. 2014 కు పూర్వం, ఆ తర్వాత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గమనించి ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. గతంలో చందాల పేరుతో దందాలు నిర్వహించి బెదిరించే వారని, శాంతి భద్రతలతో ప్రశాంతమైన వాతవరణంలో ప్రజలు వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. స్మశాన వాటికలను రూపుదిద్ది వైకుంఠదామాలుగా మార్చామని, పెళ్లికాని అమ్మాయిలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా నిరుపేదల ఇంట్లో వెలుగులు నింపిన మహనీయుడు కేసిఆర్ అని, ఏ గ్రామంలోకి వెళ్లిన కాళేశ్వర జలాలతో పచ్చని పంటపొలాలు దర్శనమిస్తున్నాయని అన్నారు. పేట అభివృద్ధి చెందడంతో కార్పోరేట్ సంస్థలు తమ వ్యాపారాలను ఇక్కడ స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధికల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల ఆనంద్, మొరిశెటి శ్రీనివాస్, సత్యనారాయణ, రాజా, శ్యామ్, లక్ష్మీకాంత్, వంశీ, శ్రీనివాస్, సోమేశ్వర్, వెంకన్న, చంద్ర శేఖర్, నాగేశ్వర్రావు, పురుషోత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించిన మంత్రి కుటుంబ సభ్యులు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని 15, 48 వార్డులలో ఆదివారం మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత, కూమారుడు వేమన్‌రెడ్డి, తండ్రి చంద్రరెడ్డి, సోదరి కట్టరేణుకలు ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... దశాబ్దాలుగా వెనుకబడిన సూర్యాపేట నియోజకవర్గాన్ని రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బిజెపిలకు లేదని, ఆ పార్టీలు చెప్పే హామీలను ప్రజలు నమ్మవద్దని, 60 ఏండ్ల పాలనలో త్రాగు, సాగు నీటికి ప్రజలు ఎన్నోఇబ్బందులను ఎదుర్కోన్నారని, విద్యుత్ కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నాడు ఉండేదని, స్వ రాష్ట్రంలో నేడు ఆ పరిస్థితి లేదని రైతులకు సాగు నీరు, 24 గం. విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని పేర్కొన్నారు. ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు ఇంటింటికి అందుతుందని తెలిపారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో కరెంట్ కోసం రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలను నేరవేర్చిందని, ప్రజలు గమనించి మంత్రిని మూడవసారి గెలిపించాలని కోరారు.



## సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి



పెన్‌పహాడ్, నవంబర్ 19, (మనం న్యూస్): సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ పార్టీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాయిమ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్లజగదీష్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రాల్లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఆనంతరంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వికలాంగులకు రూ. 4000వేల రూపాయలు పెన్షన్ ఇచ్చి తమ గౌరవాన్ని పెంచి సమాజంలో తలెత్తుకునేల ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్‌న్నారు. రాష్ట్రంలో ఉన్న వికలాంగులు మొత్తం సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని సూర్యాపేటకు ఎందరో ఎమ్మెల్యేలు వచ్చిన చిన్న అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. తొమ్మిది సంవత్సరాలలో అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపించిన ఏకైక వ్యక్తి జదీష్‌రెడ్డిన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు మల్లారెడ్డి, వెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనరావు, మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, హుస్సేన్, రవి, కోఆప్షన్ సభ్యులు రఫీ, గ్రామశాఖ ఒగ్గు గోపి, బోల్లేదు వినోద్, రాధ, కృష్ణ, బంటు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పోలీసు సంఘం కార్యాలయం ప్రారంభించిన ఎస్పీ

- పోలీసు అంతా ఒక కుటుంబం
- ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా సంప్రదించండి



సూర్యాపేట, నవంబర్ 19, (మనం న్యూస్): పోలీసుశాఖలో సుదీర్ఘకాలం పని చేసి ప్రజలకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పోందిన సిబ్బంది జిల్లాలో రిటైర్డ్ పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వీరు సంఘం కార్యకలాపాల కోసం జిల్లా కేంద్రం ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద సిబ్బంది సొంత స్థలంలో స్వతహాగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక భవనాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం నుండి రిటైర్డ్ అయినా మీ సేవలు గుర్తించదగినవాన్నరు. రిటైర్డ్ అనేది వయసుసకే కాని మనసుకు కాదు, సమాజికి సేవలు ముందు ఉండడం అభినందీనయంన్నారు. పోలీసు అంతా ఒక కుటుంబం మీకు ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా సంప్రదించడని తెలిపారు. సంఘం శాశ్విత భవనం ఏర్పాటుకు కృషి చేస్తాన్నాని తెలిపారు. సంఘం కార్యాలయం నందు అధ్యక్ష, కార్యదర్శులను అభినందించారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ ఏఎస్ఐ రంగారెడ్డి, కార్యదర్శి రిటైర్డ్ ఎస్ఐ అబ్దుల్లా, కోశాధికారిగా రిటైర్డ్ ఏఎస్ఐ కోటయ్య, వ్యవస్థాపక సభ్యులు కృష్ణారెడ్డి నీయమితులైనారు. రిటైర్డ్ సిబ్బంది డీఎస్పీ పెంచలయ్య, సీఐ భాస్కర్‌రావు, ఏఎస్ఐ గపూర్, హుస్సేన్, రషీద్ ఖాన్, ఏఎస్ఐ శంకర్‌గౌడ్, అమృతారెడ్డి, బాలకృష్ణ, వెంకటయ్య సభ్యులుగా ఉన్నారు. సంఘం స్థాపనకు స్వచ్ఛంద విరమణ పోందిన ఏఎస్ఐ కృష్ణారెడ్డి కృషి చేశారు. ఈసమావేశం నందు సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ నాగబూషణం, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఐ నారాయణ, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేట నియోజకవర్గంలో నీలి జెండా ఎగరటం ఖాయం

- బహుజన వాదాన్ని బలపరిచేందుకే బిఎస్పీలో చేరికలు
- అభివృద్ధి పేరా కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మంత్రి
- ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె



సూర్యాపేట, నవంబర్ 19, మనం ప్రతినిధి: పట్టణంలోని జమ్మిగడ్డ, బర్లపెంట బజార్లలలో బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... దొరల పాలనకు విముక్తి కలుగాలంటే నీటి జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే పిల్లల భవిష్యత్ బాగుపడుతుందని, అభివృద్ధి పేరుతో వందల కోట్లను దండుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి ఉద్యోగాలు ఇప్పిస్తామంటు పేదల వద్దనుండి లక్షల రూపాలయను వసూలు చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా, బిసీలంతా ఏకమై బహుజరినవాధాన్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావని, ఆ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, అన్నెపర్తి రాజేష్, లింగానాయక్, కుంభం నాగరాజు, రజిత, మీర్ అక్బర్, మల్సూర్, నజీమా, వెంకన్న, కళమ్మ, సతీష్, నరేష్, రజిత, పద్మ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

### బిఎస్పీలో చేరికలు

నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేల రూరల్ రుప్లాతండా, చివ్వెంల మండల పరిధిలోని పాండ్యా నాయక్ తండాలకు చెందిన 150 మంది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామ చేసి ఆదివారం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో ఆ పార్టీ కండువ కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో సుక్కో లక్ష్మణ్, శంకర్, రమేష్, బిక్షం, చందు, కళ్యాణ్, నెహ్రూ, సైదులు, రాజు, సురేష్, తదితరులు ఉన్నారు.



## కండ్ల ముందే అభివృద్ధి... ఆలోచించి ఓటు వేయండి

- ఎమ్మెల్యే సైదిరెడ్డి
- మేళ్ళచెర్వు మండలంలో ప్రచారంలో జననీరాజనాలు



మేళ్ళచెర్వు, నవంబర్ 19, మనం న్యూస్: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హాయంలో చేసిన అభివృద్ధి పనులు కండ్ల ముందే కనబడుతున్నాయని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మేళ్ళచెర్వు మండల పరిధిలోని నల్లబండ గూడెం, కప్పలతండా, దుబ్బలతండా, కందిబండ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని, నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ నెల 30న జరగనున్న పోలింగ్ బ్యాలెట్‌లో 5నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్రాన్, పందిళ్ళపల్లి శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చేరికలు ... మండల పరిధిలోని కందిబండ గ్రామానికి చెందిన 10కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో పుల్లి సైదులు, కందుల శ్రీను, పాకాల వెంకటేశ్వర్లు, పోలే కృష్ణ, మెరిగ ముత్తయ్య, కోటయ్య తదితరులు ఉన్నారు.

## దళితులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్, నవంబర్ 19, మనం న్యూస్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అర్గవర్ణ పేదలు బహుజనులు మెచ్చిన బిడ్డగా ఈ ఎన్నికలలో ఆలిండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై పోటీ చేస్తున్న తనకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. పట్టణ కేంద్రంలో పూసల కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న అధ్యక్షతన జరిగిన దళితుల రాజకీయ ఆత్మీయ సమేళ్ళనం సభకు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ప్రాంత వాసిగా మీ బిడ్డగా ఆశీర్వధించి గెలిపించాలని ఇప్పటికే గత 3సంవత్సరాల నుండి ఓజో ఫౌండేషన్ ద్వారా హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సహాయ సేవ కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందా అన్నారు. మసీద్‌లు, దేవాలయాలు, చర్చిలు, బడులలో మౌలిక వసతుల కల్పనకు ఆర్థికసహకారం, నిరుద్యోగ యువతియువకులకు ఉచితంగా శిక్షణ, పేద కుటుంబాలకు ఆర్థికసాయం అందించానన్నారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలంతా సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కుక్కల వెంకన్న, పరంగి రాములు, ముఖ్యనాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిక



తిరుమలగిరి, నవంబర్ 19, మనం న్యూస్: పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ నివాసంలో ఆదివారం మండల పరిధిలోని తొండ, ఆర్కె తండా గ్రామాలను నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశోక్, విజయ్, చంద్రమోహన్, నరేష్, చిరంజీవి, సంతోష్‌లతో పాటు నూతన్‌కల్‌మండలం టిక్యా తండాకు చెందిన హస్తం పార్టీ కార్యకర్తలు పలువురు గులాబి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కిషోర్ కూమార్ పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



తుంగతుర్తి, నవంబర్ 19, మనం న్యూస్: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా, యువజన నాయకులు కొండ నాగరాజు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పెద్దబోయిన అజయ్, కొండ రాజు, గంగారాజు, నరేష్, రాంబాబు, శ్రీశైలం, పరుషురామ్, లింగమల్లు, వినోద్, హుస్సేన్, రామారావు, రంగారావు, వెంకన్న, లింగయ్య, రాములు, సిద్ధిక్, సోనయ్య, సుమన్, నరేష్, వంశీ, వెంకన్న, కరీం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 19, (మనం, న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బహుజన్ సమజ్ పార్టీ నియోజకవర్గ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు కిరణ్ అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా బొడ్డు కిరణ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ పేద ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా వారికి సకల సామాజిక రంగాలలో మార్పు దిశగా ప్రయాణిస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ పేద ప్రజలకు ఉచిత వైద్యం నిరుపేదలకు ఎకరం భూమి అందించే దిశగా మహనీయుల పేర్లతో కాన్షిరాం యువ సర్కార్ షేక్‌బంద్‌కి బహుజన రైతు బీమా దొడ్డి కొమరయ్య భూమి హక్కు చిట్యాల ఐలమ్మ మహిళా పూలే విద్యా జీవన ఇలా మహనీయుల ఆశయాలను బహుజన సమాజ్ పార్టీ రాజ్యాధికారంలకు వచ్చిన వెంటనే నెరవేరస్తారని చెప్పారు. ఇంకా ఈయొక్క కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కొంగరి బాలరాజ్, కొంపెల్లి రాజ్, వేముల లక్ష్మణ్, సరి మహేష్, బత్తుల మనోహర్, బత్తుల పిచ్చయ్య, బొడ్డు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అండర్ - 19 జాతీయ క్రీడలకు ఎంపికైన రితీష్‌రాజ్

- అభినందించిన సిద్దిపేట స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులు




సిద్ధిపేట రూరల్, నవంబర్ 19, మనం న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ - 19 స్విమ్మింగ్ విభాగంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగిన క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రితీష్‌రాజ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. రితీష్‌రాజ్ ప్రస్తుతం ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో జరిగిన బ్యాక్ స్ట్రోక్ 200 మీటర్ల ఈవెంట్‌లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్, అండర్ - 19 హెచ్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య, ఇంచార్జ్ వెంకటేష్, ఫిజియో సామలేటి మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, భరత్‌రెడ్డి, రవిందర్, దేవరాజ్, ప్రేమ్, రంగనాథ్, హరిబాబు, శ్రీనివాస్, నరేష్ తదితరులు రితీష్‌రాజ్‌ను అభినందించారు. జాతీయ స్థాయి క్రీడల్లో సైతం రాణించి సిద్దిపేటకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## వన భోజన మహోత్సవాలకు హాజరైన కమల్ రాజు

- ఆర్యవైశ్య, పద్మశాలీ వన సమారాధనలకు హాజరు



మధిర, నవంబర్ 19, (మనం న్యూస్): మధిర మండలంలోని ఆత్కూర్ గ్రామంలో అబ్బూరి వారి మామిడి తోట నందు ఆదివారం ఆర్యవైశ్య, పద్మశాలి వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. ఈ వన సమారాధన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మధుర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు హాజరయ్యారు. ఆర్యవైశ్య, పద్మశాలీల వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తులో ఆర్యవైశ్య పద్మశాలీలకు అండగా ఉంటానని తెలిపారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా స్థలం పరిశీలన





మధిర, నవంబర్ 19, (మనం న్యూస్): మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ మధిర పట్టణంలో జరగనున్నసిఎం సభా స్థలిని ఆదివారం పరిశీలించారు. ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను సిసిఎస్ ఏసిపి రవి, సిఐ వసంత కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నాయకులు మొండితోక జయకర్, కరివేద సుధాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు.

## పల్లె పల్లె నా ప్రచార హోరు

- బిఆర్ఎస్ పాలనలోనే పండగలా వ్యవసాయం
- బిఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో రేగా కాంతారావు



కరకగూడెం, నవంబర్ 19, (మనం న్యూస్): కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రఘునాథపాలెం, బర్లగూడెం, వెంకట్రాంపురం, నర్సంపేట కాలనీ, రేగళ్ల, మోతే, తాటి గూడెం, సీతారాంపురం, కరకగూడెం, కుర్నవల్లి,భట్టుపల్లి, కన్నయ్యగూడెం, గ్రామాలలో పాల్గొన్నారు, వారికి మహిళలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు, తెలంగాణ రాకముందు గ్రామాలు ఎట్లుండే ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలి అన్నారు ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంద అన్నారు, రైతుబంధు ద్వారా రైతులకు భరోసాను కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు, రైతు ఏ కారణం చేతనైనా మృతి చెందుతే రైతు బీమా కింద ఐదు లక్షల అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో త్వరలో దళిత బంధు ను ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు, సీఎం కేసీఆర్ హయాంలోనే పేదల జీవితాలలో వెలుగులు నిండాయని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ ని దేశంలో రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు కాలువలు చెరువులు చెక్ డ్యాములు ఆనకట్టలు చిన్న పెద్ద లిఫ్ట్ స్కీములను సీఎం కేసీఆర్ ఒకే గొడుగు కిందకి తెచ్చారని ఈ విప్లవాత్మక నిర్ణయంతో సాగునీటి రంగం ఒక చిత్రం పూర్తిగా మారింది అన్నారు, సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎకరానికి 10000 ఇస్తుండగా ఎన్నికల అనంతరం దాన్ని 16 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు, అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం 2 లక్షలు , రూ.400కే గ్యాస్ సిలిండర్ సౌభాగ్య లక్ష్మి పథకం కింద పేద మహిళలకు 3000 దివ్యాంగులకు నెలకు 6 వేలు తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం కుటుంబానికి 5 లక్షల బీమా కల్పిస్తున్నట్లు వెల్లడించారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లం వెంకట్రావు గెలుపుతో భద్రాచలం అభివృద్ధి

- రోడ్ షోలో మంత్రి కేటీఆర్
- తండ్రి బాటలో తనయుడు
- దర్శనానికి రాకుండానే పట్టణంలో పర్యటన
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

భద్రాచలం, నవంబర్ 19, ( మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకటరమణ గెలిపిస్తే ఇక్కడ అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం నాడు భద్రాచలం పట్టణ కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. రైతులకు సాగు, తాగునీరు. గిరిజలకు పోడు హక్కు పత్రాలు అందించమని తెలిపారు. తెల్లం వెంకట్రావ్‌ను గెలిపిస్తే వెంకటాపురం, చర్ల మండలాల్లో జూనియర్ కాలేజీ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దర్శనం ఉంటుందని స్థానిక నాయకులు చెప్పినప్పటికీ, షెడ్యూల్ ప్రకారం కేటీఆర్ ప్రోగ్రాం ఉదయం 11 గంటలకు మొదలవ్వాలి. 1: 15 నిమిషాలకు సారపాక లోని ఐటిసి లోని హెలికాప్టర్ గ్రౌండ్ వద్ద దిగి నేరుగా అంబేద్కర్ లో ఏర్పాటుచేసిన రోషోలో పాల్గొన్నారు.

### తండ్రి బాటలోనే ... తనయుడు

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామివారి దర్శనాన్ని వచ్చేందుకు కల్వకుంట్ల కుటుంబం వెనకడుగు వేస్తోంది. ఆదివారం భద్రాచల పట్టణంలో కేటీ రామారావు పర్యటన జరిగిన విషయం విధితమే. భద్రాద్రి పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన కేటీఆర్ కు భద్రాద్రి కి వచ్చి ఆ రామయ్యను దర్శించుకునే తీరిక లేదని ప్రజలు, రామభక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ కుటుంబం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనాన్ని చేసుకొనే ముందుగానే 'మనం దినపత్రిక' స్పష్టం చేసింది .అందులో భాగంగానే సెప్టెంబర్ 29న తండ్రి బాటలోనే తనయుడు అని వార్తకథనం కూడా వెలువరించింది. ఒకవైపు భద్రాద్రి ఆలయ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి



ఉందని ప్రకటనలు విడుదల చేస్తూనే మరోవైపు భద్రాద్రి కి వచ్చి రాములోరిని దర్శించకపోవడం ఏంటని రామభక్తులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యమంత్రి హోదాలో తన తండ్రి కెసిఆర్ అవలంబిస్తున్న తీరుని తనయుడు కేటీఆర్ కూడా అవలంబిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇది లా ఉండగా కేటీఆర్ పర్యటనలో భాగంగా అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై ప్రస్తావించడం కోసమెరుపు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కవిత ,ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎమ్మెల్సీ తాతా మధు,తాండ్ర వెంకటరమణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతి కోసమే పని చేశా

- మీ ప్రేమ చూర గొన్న కాబట్టే నన్ను రెండు సార్లు గెలిపించారు
- దళితుల ఆత్మీయ సమావేశంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ



ఖమ్మం, నవంబర్ 19, (మనం న్యూస్): ఖమ్మంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కాలమంతా దళితుల అభ్యున్నతి కోసమే పని చేశానని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగర దళితుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడుతూ..మీ ఆశీర్వాదంతో ఇక్కడ గెలిచిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని అన్నారు. నేను అంబేడ్కర్ వాదిని.. కాబట్టే మీ ప్రేమను చురగొన్న అని అన్నారు. ఖమ్మం జడ్పీ సెంటర్‌లో చిన్న విగ్రహం స్థానంలో అంబేడ్కర్ 14 అడుగుల కాంస్య విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టించి అభివృద్ధి చేశానని, నాకు ఎవరు చెప్పలేదు... నా సొంతంగా నేనే పూనుకొని జెడ్పీ సెంటర్‌ను అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం చేయడం జరిగిన విషయం గుర్తు చేశారు. నేను జవాబుదారీగా ఉంటా అని, మీ కోసం మీ సంక్షేమం కోసం పని చేస్తున్నా.. ఇప్పటి వరకు నేను అత్యధిక పనులు చేసిన వారిలో అధికంగా పేదలే ఉన్నారని అన్నారు.అజయ్ అన్న మీ వాడు.. మీ బిడ్డ.. నన్ను ఆదరించండి. మీ చుట్టూ తిరికే బిడ్డకు అండగా నిలవాలి.. ఎవరో బయట నుండి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.. నేను ఇక్కడే ఉంటా.. కాంగ్రెస్ అభ్యర్థి రాత్రి అయితే సత్తుపల్లి పోతాడు. అలాంటి నాయకుడు మనకు అవసరమా అని అన్నారు. బిఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం కేసీఅర్ దళిత జాతి ఉద్ధరణ కోసం దేశంలోనే ఎక్కడా లేని విధంగా దళిత బంధు అనే అద్భుత పథకానికి రూపకల్పన చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని అన్నారు. వారిపై ఉన్న ప్రేమ అభిమానంతో 125 అడుగుల విగ్రహాన్ని సెక్రటేరియట్ పక్కనే నిర్మించి నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఅర్‌కే సాధ్యమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా 1001 స్కూల్స్ పెట్టీ ప్రతి విద్యార్థి పై లక్షా ఇరవై ఐదు వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో దళిత బంధు పెట్టాలని సీఎం కేసీఅర్‌కి విజ్ఞప్తి చేసి మరి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మంలోని అంబేడ్కర్ భవనం అభివృద్ధి, ఆధునీకరణ కోసం కేటిఆర్ ఇచ్చిన రూ.100 కోట్ల నిధుల నుండి రూ.కోటి రూపాయలు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. నాకు కులం లేదు.. మతం లేదు.. ప్రజలే నా కులమని, ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. నగరంలోని 4వ డివిజన్ నుండి బీజేపీ నుండి కృష్ణవేణి, బాబురావు, మాజీ కౌన్సిలర్ కుక్కల రాములు, మనోహర్, చంద్ర శేఖర్ రావుతో 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకుడు విజయ్ కలాం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చెరుకుపల్లి రాంబాబు, కంచర్ల దయాకర్, బుర్రి వినయ్ కుమార్, కుక్కల రాములు, కుక్కల కృష్ణ, బాబు రావు, మంద విజయ్, పెనుగూరి నాగేశ్వర రావు, మాచర్ల రామకృష్ణ, శ్రీను, దాసరి చంద్రశేఖర్, అద్దంకి శ్రీను, రంజిత్, వీరన్న, కొత్తూరు ఉపేందర్, దుడ్డేల్లి సైదులు, కుక్కల రామకృష్ణ, దాసరి తిరుపయ్య, కుక్కల జనకిరాములు తదితరులు ఉన్నారు.

## ఊరూరా చేరికలు- వాడవాడ బ్రహ్మరథం


- కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



గార్ల, నవంబర్ 19, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఊరూరా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతూ వాడ వాడల ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు బ్రహ్మరథం పట్టారు. ఆదివారం గార్ల మండలంలోని పుల్లూరు, బిఆర్ఎం తండా, రాజ్ తండా,చిన్న బంజరా, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, పోచారం గ్రామ పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామ పంచాయతీల యువకులు మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి మంగళహారతులు పడుతు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత వాగ్దానలకు ప్రజలు ఈ నెల 30న తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి తగిన గుణపాఠం నేర్పనున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులకు ఆకర్షితులై ఊరూరా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వచ్చే ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో తన విజయాన్ని ఆపడం ఎవ్వరితరం కాదని ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, వైఎస్ఆర్ టిపి ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్, సిపిఐ జిల్లా నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్,గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, ముల్కనూరు ఎంపిటీసి మాలోత్ వెంకట్ లాల్, షంషాద్ బేగం, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ఎంపిటీసిలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు త్యాగాలు మావి ... నేడు భోగాలు మీవి

- తెలంగాణలో అనాధలుగా మిగిలిన ఉద్యమకారులు
- అవమానపరుస్తున్న బిఆర్ఎస్
- అక్కడ ఇమడలేకనే కాంగ్రెస్‌లో చేరాం
- ఉద్యమకారుడు పటేల్ వెంకటేశ్వర్లు





చర్ల, నవంబర్ 19, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన తమను బిఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అవమానాలకు గురి చేస్తూ విస్మరిస్తున్నారని పదేళ్లుగా ఓపికతో ఉన్నప్పటికీ నాటి తెలంగాణ ఉద్యమ నేత ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట దశాబ్ద కాలం ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న బిఆర్ఎస్ నేతల పోకడలతో విసుగు చెంది... ఈమడలేకనే కాంగ్రెస్ పార్టీలో చేరామని ఉద్యమకారులు పటేల్ వెంకటేశ్వర్లు అన్నారు. తమపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే భార్య బిడ్డలను వదిలేసి తిండి తిప్పలు లేక రాష్ట్ర సాధన కోసం పోలీసుల లాఠీ దెబ్బలు తిని ఉద్యమ సాధనలో తమ వంతు ఉద్యమాలు చేశామని ఆయన అన్నారు. అయినప్పటికీ ఏనాడు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే నడిచామని కానీ కొంతమంది నాయకులు తమని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేశారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోమన్నారు. నేడు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కొంతమంది ముఖ్య నేతలు నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనకుండా ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రశ్నించే హక్కు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించామని చెప్పుకుంటున్న నాయకులు నాడు తెలంగాణ ఉద్యమకారుల వెంట మరి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఉద్యమకారులుగా ఉన్న మేము వివిధ పార్టీలలో చేరామనీది పచ్చి అబద్ధామని అన్నారు. ఉద్యమకారుల్లో ఒకళ్ళిద్దరూ పార్టీలు మారినంత మాత్రాన ఉద్యమకారులందరినీ అగౌరవపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదని అన్నారు. నాడు ఉద్యమకారులు ఉద్యమం చేయకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదా అని గుర్తు చేశారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని నాయకులు ఈనాడు తెలంగాణ ఉద్యమకారుల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.నాడు తెలంగాణ ఉద్యమంలోని తొలి రోజులలో ఉద్యమ జెండా పట్టుకుని తిరుగుతున్న మమ్మలను చూసి కొంతమంది తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకులు నవ్వినప్పటికీ మేము ఏమాత్రం జంకకుండా తెలంగాణ ఉద్యమ సాధన కోసం ఎండనక వాననక జెండా పట్టుకొని తిరిగామని కానీ స్వరాష్ట్రం సాధించిన తర్వాత ఉద్యమంలో పాల్గొనని నాయకులు నేడు ఉద్యమకారులను అవహేళనగా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## ఖమ్మం అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

ఖమ్మం, నవంబర్ 19, (మనం బ్యూరో): ఖమ్మం అభివృద్ధిపై చర్యకు సిద్ధమా అని మంత్రి పువ్వాడకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సవాల్ విసిరారు. ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం పట్టణంలోని త్రీ టౌన్ ప్రాంతంలోని వాసవి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడారు. అధికార అహంకారంతో ఆర్య వైశ్యులను బెదిరిస్తూన్నారని, నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఆర్య వైశ్యులు నాకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్య వైశ్యుల ఆత్మగౌరవం తెలియని వారు విర్రవీగుతున్నారని, కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్‌ను చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. ఖమ్మం చరిత్రలో ఏనాడైనా ఇలాంటి అరాచకం చూసామా అని ప్రశ్నించారు.

ఖమ్మంలో అభివృద్ధిపై చర్చకు వచ్చే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. ప్రకాశ్ నగర్ బ్రిడ్జి, బై పాస్ బ్రిడ్జి, మార్కెట్ నిర్మాణం, ఆర్వోబీ, హాస్పిటల్స్ నిర్మాణం చేసిన చరిత్ర నాదన్నారు. గోళ్ళపాడు ఛానల్ కాంట్రాక్టర్‌ను బెదిరించి 70 కోట్ల పని 170 కోట్లకు పెంచి సొంత కంపెనీతో దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. అరాచకం, అవినీతి, అక్రమ కేసులు లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిలక్, మధుతో పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇందిరమ్మ రాజ్యం రావాలని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో యాదవ సోదరులు అప్పులు తెచ్చి డీడీలు కట్టిన యాదవులకు ఇంతవరకు గొర్రెలు పంపిణీ చేయలేదని, 43వేల రూపాయల డీడీలు రెండు సంవత్సరాల క్రితం కట్టి మోసపోయిన యాదవ సోదరు లందరికి మొదటి పనిగా వీళ్ళ ముక్కు పిండి, కట్టిన డబ్బులకు గొర్రెలు అందజేస్తామని మీ శీనన్నగా భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. అదేవి ధంగా గ్యాస్ సిలిండర్ 500 కె ఇస్తామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోనే భర్తీ చేస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని మాయమాటలు నమ్మి కలవకుండా చంద్రశేఖర్ రావుకు రెండుసార్లు అధికారం ఇచ్చారు కానీ దళిత బంధు దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరు ద్యోగులకు ఉద్యోగాలు లాంటి వాగ్దానాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన కేసీఆర్ వాటిని నిరబెట్టుకోలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం ఆరు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి తప్ప యువతకు ఒక్క ఉద్యోగం రాలేదని, యువతని రైతులను మహిళలను గిరిజలను మోసం చేశారని, కెసిఆర్ మోసం చేయనివారు ఎవరు లేరని, తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని తెలిపారు. సిపిఐ పార్టీకూడా 119 నియోజకవర్గాల్లో మాకు మద్దతిస్తుందని, షర్మిల స్వచ్ఛందంగా కేసీఆర్ పాలన రావద్దని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని షర్మిలకు కాంగ్రెస్ పార్టీ తరపున తన తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ శ్రీనన్న గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఆయన వెంట పీసీసీ నాయకులు రాయల నాగేశ్వరావు, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీపీఐ నాయకులు మల్లేష్ కూసుమంచి ఎంపిటీసి మాదాసు ఉపేందర్‌రావు, ఈశ్వరమాదారం సర్పంచ్ ఎర్రబోలు సూర్యానారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మంకేనా వాసు,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, జూకూరి గోపాల్ రావు, యడవల్లి ముత్తయ్య,పిర్యానాయక్ హఫీజ్ వుద్దీన్,అంజి రెడ్డి,వీరారెడ్డి కందుల కృష్ణా, మోదుగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ లక్ష్యం

- బిఆర్ఎస్, బిజెపిలు ఒకే తాను గుడ్డలు
- పదేళ్లు వంచించి.. మళ్లీ మోసం చేసేందుకు యత్నిస్తున్నాయి
- ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలి
- హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఒడితెల ప్రణవ్‌బాబు

జమ్మికుంట, నవంబర్ 19, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యమని, సురక్షిత పాలన కోసం నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్‌ను ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి నివాసంలో జమ్మికుంట , ఇల్లందకుంట మండలాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపిలు రెండు ఒకే తాను గుడ్డలని గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మాయ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారే తప్ప ఇప్పటివరకు ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీని కట్టబెట్టి ప్రభుత్వ ఏర్పాటు దిశగా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు అందించి మీ ఆశీర్వాదం తీసుకుంటానన్నారు.

**మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ**

రాష్ట్రంతో పాటు దేశంలోని మహిళలందరూ సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. దానికోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి మహిళా ఖాతాలో మహాలక్ష్మి పథకం కింద రెండు వేల ఐదు వందల రూపాయలు ప్రతినెల జమ చేస్తుందని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, అలాగే రాష్ట్రంలోని ప్రతి మహిళ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల ఫైలుపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య సంతకం చేసి అమలు చేస్తున్నారన్నారు. డిసెంబర్ మూడవ తేదీ తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలపై ఇక్కడి ముఖ్యమంత్రి సంతకం చేసి మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు.

**మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న బిజెపి , బిఆర్ఎస్‌లు**



మరొకసారి ఎన్నికల్లో గెలుపొందాలని బిజెపి, బిఆర్ఎస్‌లు మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ మరో నయవంచనకు తెరతీస్తున్నారని ప్రణవ్ అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని దానికి నిదర్శనమే ఇప్పుడు ఉన్న నిత్యవసర సరుకుల ధరలన్నారు. సామాన్యునిపై భారం మోపుతున్న పార్టీలను సార్వత్రిక ఎన్నికల్లో బొందపెట్టి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సభ్యులు మొలుగురు సదయ్య, బిఆర్ఎస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ శ్రీనివాస్, నాయకులు మర్రి సదానందం, కలకోట యాదగిరి, ఏరెడ్డి నిరంజన్ రెడ్డి, మణెమ్మ, రమాదేవి, ఎండి షమీంలతోపాటు సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రణవ్‌బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, కసుబోజల వెంకన్న, ఎండి.సలీం, ఎగ్గిని శ్రీనివాస్, ఎండి.హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి



ముత్తారం, నవంబర్ 19, మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రానికి చెందిన మారం సుగుణమ్మ 68 పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం వృద్ధాప్యంలో అనారోగ్యం పాలైతే చూసుకునేవారు ఎవరు లేరని నిత్యం అంటుండేదని అదేవిధంగా ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు మృతి చెందారని మనస్థాపంతో, వృద్ధా ప్యంలో చూసుకునే వారు లేరనే బెంగతో ఆదివారం ఉదయం ఐదు గంటలకు బయటకు వెళ్లి చూసేసరికి నాభార్య కింద పడిపోయి ఉండగా దగ్గరికి వెళ్లి చూసేసరికి ఏదో పురుగుల మందు తాగి చనిపోయిందని తెలిపారు. నా భార్య మృతిపై ఎవరిపైన ఎలాంటి అనుమానం లేదని భర్త వీరారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.


## అడవి శ్రీరాంపూర్‌లో చికిత్స పొందుతూ వివాహిత మృతి



ముత్తారం, నవంబర్ 19, మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన భోగం మల్లేశ్వరి 35, గత మూడు రోజుల క్రితం భర్తతో కలిసి పొలానికి మందు స్ప్రే చేయడం కోసం వెళ్లి పొలానికి మందు స్ప్రే చేస్తున్న భర్తకు పంపులో నీళ్లు పోస్తున్న క్రమంలో మందు శరీర భాగం మీద పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోగా, గమనించిన భర్త పక్క వారి సహాయంతో ఓ ప్రవేట్ ఆసుపత్రికి తీసుకు పోగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిందని డాక్టర్లు, భర్త తెలిపారు.

## కాంగ్రెస్ సర్కార్ వస్తుంది.. ఆరు గ్యారంటీలు ఇస్తుంది

- ప్రతి ఒక్కరి గుండెల్లో చేతి గుర్తు పదిలం
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్, నవంబర్ 19, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కరీంనగర్‌తో పాటు అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరచడం ఖాయమని కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా సాగుతోన్న కాంగ్రెస్‌ను నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం నియోజకవర్గంలోని చెర్లభూత్కూర్, తహర్ కొండాపూర్, బహుదూర్ ఖాన్ పేట్, 17,18,19 డివిజన్లలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పురుమల్ల శ్రీనివాస్ గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శీనన్నకు ప్రజలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోనిబిఆర్ఎస్ పార్టీ ప్రజలకు మాయ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారే తప్ప ఇప్పటివరకు ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలు మరచిన బిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తోందని విమర్శించారు. హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేసి తీరుతుందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటేసి ఘన విజయాన్ని అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో తోడుంటానని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

- యాదవ సంఘం మండల అధ్యక్షులు సదానందం



చిగురుమామిడి, నవంబర్ 19, (మనం న్యూస్): యాదవులు రాజకీయ, ఆర్థిక, సామాజిక సేవా రంగాల్లో రాణించాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు ముక్కెర సదానందం యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో కుర్మ, యాదవ సంఘం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కలిగిన యాదవులు సత్తా చాటాలన్నారు. ఒకే కులం ఒకే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. యాదవులంతా ఐక్యతతో ఉంటూ హక్కులను సాధించుకుని, ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు పోతరవేని నరసయ్య, నాయకులు చందబోయిన కుమార్ స్వామి, చందబోయిన సంపత్, రవీందర్, మర్రి రాజు, ఆసరి శ్రీనివాస్, పోతర మహేందర్, మురిపాల తిరుపతి, పెద్ది వీరయ్య, అనిల్, అమరాజు మల్లయ్య, చెందబోయిన ఐలయ్య, చీకుట్ల కొమరయ్య, చెన్నవేని అనిల్, గుంటి అయిలయ్య, కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

- హామీలు అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం
- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్



నస్పూర్, నవంబర్ 19, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, యువకుడు, ఉన్నత విద్యావంతుడైన వెరబెల్లి రఘునాథ్ ను కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి సంస్థ గుండెకాయ లాంటిదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చిందని, ఓపెన్ కాస్ట్ లో మట్టి వెలికి తీయాల్సిన కంపెనీలు ప్రస్తుతం బొగ్గు కూడా వెలికి తీస్తున్నాయని అన్నారు. సింగరేణి ప్రాంత ఓట్లు కేసీఆర్ కు కావాలంటే సింగరేణికి రావాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడా లేనివిధంగా క్వింటాల్ వరి ధాన్యానికి తరుగు లేకుండా 3100 రూపాయలు చెల్లిస్తామన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామనగానే కొంతమంది పార్టీని వీడారని, బీసీలు అంటే వారికి అంత చిన్న చూపా అని అన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతుండగా జై ఈటెల, సీఎం ఈటెల అంటూ బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలంగాణలో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని, నిరుద్యోగ భృతి, ఇండ్ల స్థలాలు, రుణ మాఫీ చేస్తామని మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అని, అర చేతిలో బెల్లం పెట్టి మోచేతి నాకించు రకం కేసీఆర్ అని అన్నారు. హుజురాబాద్‌లో తనను ఓడించడానికి 600 కోట్లు ఖర్చు చేశారని, దళిత బంధు పథకంలో భాగంగా రెండు వేల కోట్లు చెల్లించారన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి వచ్చిన పలువురికి ఈటల రాజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీవారి కళ్యాణం



వీణవంక, నవంబర్ 19, (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కొలువైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి జన్మనక్షత్రం శ్రవణం సందర్భంగా ఆదివారం ఆలయమునందు అర్చకులు సంతోష్‌చార్యులు, నర్సింహచార్యులు శ్రీవారి కళ్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి దాతలుగా రామోజు సత్యనారాయణ శైలజ,పాకాల లక్ష్మారెడ్డి రమాదేవి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్



శంకరపట్నం, నవంబర్ 19, (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేశవపట్నం కేంద్రంతో పాటు కొత్తగట్టు గ్రామంలో ఆదివారం ఎసిపి జీవన్ రెడ్డి, హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్ కుమార్, కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎన్నికల కోడ్ పట్ల అవగాహన కల్పించారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లయితే వారి గురించి ఎలక్షన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 నెంబర్ ద్వారా గాని సి విజిల్ యాప్ ద్వారా గాని స్థానిక పోలీస్ స్టేషన్ 100 డయల్ ద్వారా గాని సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్‌వి చిల్లర రాజకీయాలు

- తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అమ్ముతున్న కెసిఆర్..
- బిజెపి అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఐటి రద్దు చేస్తాం..
- ఆడబిడ్డ సంధ్యారాణిని భారీ మెజారిటీతో గెలిపించాలి.
- బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్



గోదావరిఖని, నవంబర్ 19, (మనం న్యూస్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బిజెపి చేరికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. ఆదివారం గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రజా సంకల్ప సభకు ఆయన హాజరయ్యారు. మొదటగా గోదావరి నది బ్రిడ్జి వద్ద ఈటెల రాజేందర్ కు రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కందుల సంధ్యారాణి తన అనుచరులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం బైకు ర్యాలీగా సభ స్థలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే సంధ్యారాణి గెలుస్తుందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి ప్రజల మధ్య ఉన్న సంధ్యారాణిని గెలిపించుకొని ఇక్కడ సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికులకు సంబంధించిన ఐటీని రద్దు చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని అమ్ముతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు గల్లంతు అవుతాయని, బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలోకి పడిపోతుందని విమర్శించారు. అలాగే సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పై పవర్ కమిటీ వేతనాలతో పాటు కనీస సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే వరి ధాన్యానికి క్వింటల్ కు 3100 రూపాయలు ఇప్పిస్తామన్నారు. అలాగే బీసీ బిడ్డను సీఎం చేస్తానని ర్యాలీ నరేంద్ర మోడీ గొప్ప నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలను పక్కనపెట్టి మద్యం, డబ్బులను, పోలీసులను, అధికారాన్ని నమ్ముకున్నాడని విమర్శించారు. రామగుండం నియోజకవర్గంలో ఆడబిడ్డ సంధ్యారాణిని పిలిపిస్తే తను ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సంధ్యారాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రావుల రమానాత్, వడ్డేపల్లి రామచందర్, బల్మూరు వనిత, హిమానాథ్ గౌడ్, కోమళ్ళ మహేష్, మామిడి రాజేష్, మాతంగి రేణుక, గండ్ల ధర్మపురి, బోడగుంట జనార్ధన్, పెద్దపల్లి రవీందర్, సులువ లక్ష్మీ నరసయ్య, క్యాతం వెంకటరమణ, జక్కుల నరహరి, స్వరూప, యాదగిరి, సత్తయ్య, కొమ్ము శ్రీను, గోపనోని నవీన్ గౌడ్, మాధవ్, మూల హరీష్, పిల్లి శివయ్య, లక్ష్మణ్ యాదవ్, దాసరి ఓదెలు, చంద్రశేఖర్, కొమ్ము గట్టయ్య, లింగం నాయక్, రాజేష్, నాయక్, రమేష్, సతీష్ కుమార్, సంపత్, రాజేష్, నరసయ్య, సాగర్, విజయ్, సురేష్, మల్లేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సతీష్‌కుమార్ గెలుపు కోసం బంధువుల ప్రచారం



చిగురుమామిడి, నవంబర్ 19, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన బంధువులు డాక్టర్‌ప్రమోద్, డాక్టర్ మాధవి, డాక్టర్ సంహితలు మండలంలోని చిన్న ముల్కనూర్, సుందరగిరి, ఇందుర్తి, రేగొండ, చిగురుమామిడిలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ కు తాగు, సాగునీరు, విద్య, వైద్య ,మౌలిక సదుపాయాల కల్పనలో వేల కోట్లతో సతీష్ కుమార్ అభివృద్ధి చేశారన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించాలంటే ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడోసారి భారీ మెజారిటీతో సతీష్ కుమార్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, అందె సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వినోద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం


- మాల మహానాడు




బెల్లంపల్లి, నవంబర్ 19, (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మాలమహానాడు నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలమహానాడు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయమై నియోజకవర్గంలోని మాల కుల పెద్దమనుషుల అందరితో చర్చించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ కు బే షరతుగా మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మాల భవనం సైతం ఇవ్వకుండా అన్యాయం చేశారని అంబేద్కర్ భవన్ నిర్మాణం విషయంలో సైతం జాప్యం చేస్తూ మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అందుకే నవంబర్ 30వ తేదీన మాలలందరం గడ్డం వినోద్ కు ఓటు వేసి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కుంభాల రాజేష్, కాసర్ల యాదగిరి, సబ్బని రాజనర్సు, దాసరి ప్రతాప్, గుర్రం కిరణ్, ప్రదీప్, అమృత, జయ, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నేతృత్వంలోనే బంగారు తెలంగాణ సాధ్యం

- రాబోయే ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టండి
- రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని, నవంబర్ 1, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటుందని రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివా రం స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆయన వాకర్స్, క్రీడాకారు లను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థా నిక స్టేడియంలోని సౌకర్యాల కల్పనకు సింగరేణి అధికారులతో మాట్లాడానని, టెండర్ ప్రాసెస్‌లో ఉన్నట్లు తెలిపారు. 8వ కాలనీ స్టేడియంలో ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారుల నెట్ ప్రాక్టీస్ కోసం సంబంధిత నెట్టును ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పార్కులను,జిమ్ములను ఏర్పాటు చేస్తామని అన్నారు. విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి నుంచి స్టేడియం ప్రాంగణంలో షుగర్ వైద్య పరీక్షను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రామగుండం నియోజకవర్గం నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం 500 కోట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని ఆయన కోరారు. 10 ఏళ్ల కాలంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా చేశారని, రాబోయే ఎన్నికల్లో మరొకసారి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతారని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు ఆయన చెప్పారు. రాబోయే కాలంలో గోదావరి నదిలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రామగుండంలోని యువతకు ఉపాధి కల్పన కోసం నిరుద్యోగ నిర్మూలన కోసం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండుసార్లు జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రామగుండంలో అనేక పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. భవిష్యత్తులో రామగుండం ఇండస్ట్రియల్ కారిడార్ గా నిలుస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ఒక ఉద్యమకారునిగా నన్ను గుర్తించి ప్రజలందరూ ఒక తాటిపైకి వచ్చి నన్ను గెలిపించారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ప్రజలందరూ తనతో కలిసి రావాలని ఆయన కోరారు. రామగుండంలో జరిగిన అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే చందర్ అభ్యర్థించారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా ఉండి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు రామ్మూర్తి, పిటి స్వామి, కౌటం బాబు మెతుకు దేవరాజ్, బెండే నాగభూషణ్ గౌడ్, డాక్టర్ శ్రీహరి, తోకల రమేష్, అక్షర మల్లేష్, కొర్రి ఓదెలు, అనుముల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుదల, ఇతర సమస్యలను పరిష్కరించే పార్టీలకే ఓటేయాలి

- సింగరేణి కాలరీస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



మంచిర్యాల, నవంబర్ 19, (మనం న్యూస్):చాలీ చాలని కోల్ మైన్స్ పెన్షన్‌తో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సింగరేణి విశ్రాంత కార్మికులకు కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదలకు, ఇతర సమస్యలకు కృషి చేసే పార్టీలకే ఓటు వేయాలని సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం జిల్లా సింగరేణి కాలరీస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. ఆదివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో జరిగిన సింగరేణి విశ్రాంత కార్మికులు సమస్యలపై చర్చించి ఈ మేరకు తీర్మానం చేశారు. విశ్రాంత కార్మికుల సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టాలని కోరారు. 25 శాతం నుండి 50 శాతం పెన్షన్ పెంపుదలకు కృషి చేసే ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీలకే ఓట్లు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా సింగరేణి అధికారులకు ఇస్తున్న మాదిరిగానే విశ్రాంత కార్మికులకు కూడా పెరిగిన గ్రాత్యుటీ 20 లక్షలు చెల్లించాలని, హెల్త్ కార్డు పైన ఇపుడు ఇస్తున్న 8 లక్షల పరిమితిని 25 లక్షల వరకు పెంచి వైద్యం అందించాలని కోరారు. ముఖ్యమంత్రి కే.సిఆర్. గతంలో చేసిన వాగ్దానం మేరకు సొంత ఇల్లు లేని విశ్రాంత కార్మికులకు 200 గజాల స్థలం ఇవ్వాలని దాంతో పాటు, ఇల్లుకట్టుకోవడానికి 15 లక్షల వడ్డీ లేని ఋణం ఇవ్వాలని కోరారు. తమకు కూడా ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ ఇవ్వాలని తెల్ల రేషన్ కార్డులు కూడా అందజేయాలనీ కోరారు. సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో ఉచితంగానే వైద్యం అందించాలని సింగరేణి విశ్రాంత కార్మికులు ఎదురుకునే తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యన్ని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంతారెడ్డి కి,బారాసా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే.తారకరామారావు, బిజెపి పార్టీ అధ్యక్షుడు కిషన రెడ్డి లకు తమ సమస్యలను వారి రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ ఈ మెయిల్ పంపాలని కూడా తీర్మాన చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు బోడ రాజమౌళి, రాల్ల బండి రాజన్న, గుండ సుధాకర్, బి.లక్ష్మినారాయణ గౌడ్,పూదరి నర్సయ్య, ఏ. బాల మల్లయ్య, కాటాం లక్ష్మణ్, శ్రీ రామోజు రమేష్, పాత విగ్నేష్, గుమస శంకర్, కలగూర బానయ్య, పి శంకర్ రావు, మైదం సాయన్న, కె.సత్యనారాయణ, కె.నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట

- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు



వేములవాడ, నవంబర్ 19, (మనం న్యూస్): రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. ఆదివారం పట్టణంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని బ్రాహ్మణులందరి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో వివక్షకు గురై ఇబ్బందులు ఎదుర్కొన్న బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నిలిచే క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేసి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం వారి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందరితో సమానంగా బ్రాహ్మణ కుటుంబాలకు రుణాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. వేములవాడ పట్టణంలో సుమారు 25 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో బ్రాహ్మణ కుటుంబాల సమస్యలు పరిష్కరించేందుకు సీఎంకు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే వేములవాడ పట్టణంలోని బ్రాహ్మణ కుటుంబాల సమస్యలన్నీ పరిష్కరించడంతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మామిడిపల్లి రాజన్న, కృష్ణమూర్తి, ఈశ్వర గారి రమణ, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ డైరెక్టర్ సంకేపల్లి సుమలత- సుధాకర్ శర్మ, బ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుంచి అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ



చిగురుమామిడి, నవంబర్ 19, (మనం న్యూస్): హుస్నాబాద్ సిద్దేశ్వర స్వామి కొండపైనున్న అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ వరకు అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ, అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ వచ్చే నెల 26న అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి మాలధారులకు బిక్షనం దించే వారు గోత్ర నామాలు, భిక్ష పెట్టే తేదీలు కమిటీ వాకి తెలియపరచాలని సూచించారు. అన్నదానం నిర్వహించే వారు ఐదు వేల 16 రూపాయలు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ బాధ్యులు ఆకుల వెంకట్, చంద్రయ్య, కొత్తపల్లి అశోక్, అయిలేని శంకర్‌రెడ్డి, వెంకటరమణ, నర్సింహాచారి, శ్రీనివాస్, బండారి రామస్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటును అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్ అధోగతే

- ప్రజలను చైతన్యపరుస్తోన్న జై భారత్ సంస్థ సభ్యులు



మంచిర్యాల, నవంబర్ 19, (మనం న్యూస్): త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నోటుకు ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే అవుతుందని జై భారత్ సంస్థ మంచిర్యాల సభ్యులు సుధాకర్ అన్నారు. ఆదివారం ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమంలో భాగంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లు నోటుకు, మద్యానికి అయిదేళ్ళ భవిష్యత్తును అమ్ముకుంటే బతికి ఉన్నా శవంతో సమానమని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో నాయకులు చూపే డబ్బుల ఎరకు ఆశ పడితే మరో ఐదు సంవత్సరాలపాటు మోసపోవడం ఖాయమన్నారు. ఇలాంటి వికృత వ్యవస్థ కోసమా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ లాంటి ఎందరో మహనీయులు వారి జీవితాలను త్యాగం చేసిందని ప్రశ్నించారు. కోట్లకు కోట్లు డబ్బుని ఎరగా వేస్తుంటే ఎన్నికల్లో సామాన్యులు పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని సుధాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓటర్లు నైతిక బాధ్యత, అర్హత, నిబద్ధత, సమర్థత కలిగిన నాయకులను మాత్రమే గెలిపించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ సంస్థ నాయకులు ఆంజనేయులు, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



మంచిర్యాల, నవంబర్ 19, (మనం న్యూస్): కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామిని గెలిపించాలని కోరుతూ చెన్నూరులోని జెండావాడ యూత్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెన్న నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే భరోసా కలిపిస్తుందని చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు,ఇతర పథకాలను ప్రజలకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్, హమీద్, నూర్ ఖాన్, కుర్మా సత్తయ్య గౌడ్, హమ్ము, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే తిప్పలు తప్పవు
- తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం



గోదావరిఖని, నవంబర్ 19, (మనం న్యూస్): రాష్ట్రంలో దోపిడి, నిరంకుశ పాలన కొనసాగిస్తోన్న సిఎం కెసిఆర్ ను గద్దె దించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దోపిడీ, నిరంకుశ పాలనపై పోరాటం చేసి ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తోందని చెప్పారు. ఈ ఎన్నికల్లో రామగుండం అభ్యర్థి రాజ్ ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. మళ్లీ బిఆర్ఎస్ ను గెలిపిస్తే తెలంగాణలో అభివృద్ధి ఉండదని, ప్రజలకు అన్ని విధాలా తిప్పలు తప్పవన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే మన ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం పోరాటం మరువలేదని, ఆయన కోరుకున్న తెలంగాణ కేసీఆర్‌తో సాధ్యం కాలేదన్నారు. అందుకే కేసీఆర్ ను గద్దె దింపడానికి తెలంగాణ జన సమితి పార్టీ పెట్టారని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ఏఐటియుసి నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలన అందరికీ ఆదర్శం



లక్షెట్టిపేట్, నవంబర్ 19, (మనం న్యూస్): ఇందిరమ్మ పాలన అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 106 వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నేతలు నివాళర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిర ఎన్నో సేవలు అందించారన్నారు. తన పాలన సమయంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ప్రధాని హోదాలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోని ముందుకు నడిచారన్నారు. ఇప్పటికీ మన తెలంగాణలో మారుమూల గ్రామాల్లోని ప్రజలు ఇందిరాగాంధీ సేవలను, చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుని ప్రశంసిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజలైతే ఆమెను ఇప్పటికీ ప్రేమగా 'ఇందిరమ్మ' అని పిలుస్తుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్,మాజీ సర్పంచ్ రాయలింగు, మాజీ ఎంపీటీసీ మడిపెల్లి స్వామి, వార్డ్ అధ్యక్షులు హాజీ, కిషన్, రాజు, అమీర్, పోతారాజుల శ్రీనివాస్, హఫీజ్, రవీందర్, సాజిత్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటా ప్రచారం



కరీంనగర్, నవంబర్ 19, (మనం న్యూస్): కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ స్థానిక 37వ డివిజన్‌లో శక్తి కేంద్ర ఇంచార్జ్ వరాల దేవేందర్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, 55 డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, పద్మనగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గుంజేటి శివకుమార్, నాయకులు ఎన్నం ప్రకాష్, చంద్రశేఖర్, మామిడి రమేష్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, గీత, గోవిందం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



ఇల్లందకుంట, నవంబర్ 19, (మనం న్యూస్): భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావుతో పాటు నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మేన్ చైర్మన్ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు కిరణ్, లక్ష్మణ్, ఓదెలు, రవి, దేవేందర్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

- మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడం రజిత



ఇల్లందకుంట, నవంబర్ 19, (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడం రజిత శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని బూజునూరు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీ పథకాలను అమలు పరుస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి విషయాన్ని తుచ తప్పకుండా పాటిస్తుందని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన ఒడితల ప్రణవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు కాందారి రజిని, సుజిత, సోమిడి కోమల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న సినీ నటులు సుమన్



వేములవాడ, నవంబర్ 19, (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సినీ నటులు సుమన్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజన్న ఆలయంలో కొలువుదీరిన స్వామి, అమ్మ వార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కును చెల్లించుకున్నారు. తదనంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు సుమన్‌ను ఆశీర్వదించగా అధికారులు రాజన్న చిత్ర పటం,స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రం వేములవాడ అని,రాజన్న దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. కరీంనగర్ పట్టణంలో ఓ శుభకార్యంలో పాల్గొన్న తనను గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, తన అభిమాని మహంకాళి శ్రీనివాస్ గౌడ్ రాజన్న ఆలయానికి రావాల్సిందిగా కోరినట్లు తెలిపారు. రాజన్నను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యన్నదాన సత్రం ట్రస్ట్ సభ్యులు నల్గొండ నేరెళ్ల రాజు గౌడ్, గడ్డమీది రాజు గౌడ్, జవాద్ శేఖర్ గౌడ్, సైకిల్ రవిగౌడ్, వడ్లకొండ సంతోష్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్,సత్యం గౌడ్ శ్రీని వాస్ గౌడ్, శేఖర్ గౌడ్, విశాల్ గౌడ్, బాలు గౌడ్ లతో పాటు అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో కలెక్టర్ పమేలా సత్పతి



వేములవాడ, నవంబర్ 19, (మనం న్యూస్) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు కలెక్టర్‌ను ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్, ఆలయ ఇన్స్‌పెక్టర్ పవన్, అర్చకులు పాల్గొన్నారు.

# చేజారిన ప్రపంచకప్!



రోహిత్ శర్మ సూపర్ కెప్టెన్సీ.. విరాట్ కోహ్లీ సెంచరీల మోత.. మహమ్మద్ షమీ అత్యధిక వికెట్ల ప్రదర్శన.. ఏవి కూడా టీమిండియాను విశ్వ విజేతగా నిలబెట్టలేకపోయాయి. తిరుగులేని ఆటతో ఎదురు వచ్చిన ప్రతీ జట్టును మట్టికరిపించిన టీమిండియా.. అసలు సిసలు పోరులో మాత్రం తేలిపోయింది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్కు దురదృష్టం కూడా తోడవడంతో మరోసారి తృటిలో ప్రపంచకప్ను చేజార్చుకుంది. ప్రత్యర్థి ప్రణాళికల ముందు చిత్తయ్యింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఫైనల్లో సమష్టిగా విఫలమైన టీమిండియా 6 వికెట్ల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో 140 కోట్ల భారతీయులకు గుండె కోతను మిగిల్చింది. 2003 పరాజయాన్నే రిపీట్ చేస్తూ మరోసారి ఆస్ట్రేలియాకే టైటిల్ కట్టబెట్టింది. నాకౌట్ మ్యాచ్లంటే చెలరేగిపోయే ఆసీస్ మరోసారి అసాధారణ ప్రదర్శనతో ఆరో టైటిల్ను సొంతం చేసుకుంది. టాస్ గెలవడం.. కండిషన్స్కు తగ్గట్లు ఆడటం.. డ్యూ రావడం ఆ జట్టుకు కలిసొచ్చింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిం డియా నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. విరాట్ కోహ్లీ(63 బంతుల్లో 4 ఫోర్లతో 53), కేఎల్ రాహుల్(107 బంతుల్లో ఫోర్తో 66), రోహిత్ శర్మ(31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్లతో 47)లు మినహా అంతా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, జోష్ హజెల్ వుడ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. గ్లేన్ మ్యాక్స్వెల్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య చేధనకు దిగిన ఆస్ట్రేలియా 43 ఓవర్లలో 4 వికెట్లకు 241 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ట్రావిస్ హెడ్(120 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్స్లతో 137) విధ్వంసకర శతకంతో భారత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(110 బంతుల్లో 4 ఫోర్లతో 58 నాటౌట్) రాణించాడు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. స్వల్ప లక్ష్యచేధనకు దిగిన ఆస్ట్రేలియాకు భారత బౌలర్లు ఆరంభంలోనే షాకిచ్చారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే డేవిడ్ వార్నర్(7)ను షమీ పెవిలియన్ చేర్చగా.. మిచెల్ మార్ష్(15), స్టీవ్ స్మిత్(4)లను బుమ్రా ఔట్ చేశాడు. దాంతో 47 పరుగులకే ఆసీస్ 3 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్తో కలిసి ట్రావిస్ హెడ్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. పూర్తిగా టెస్ట్ బ్యాటింగ్తో ఈ జోడీ క్రీజులో సెట్ అయ్యేందుకు ప్రయత్నించింది. డ్యూ వచ్చే వరకు వేచి చూసిన ఈ జోడీ ఆ తర్వాత పిచ్ బ్యాటింగ్కు అనుకూలంగా మారిన తర్వాత చెలరేగింది. రోహిత్ శర్మ బౌలింగ్ మార్పులు చేసినా.. ఫీల్ సెటప్ మార్చినా.. ఈ జోడీ అవకాశం ఇవ్వలేదు. 58 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసుకున్నట్రావిస్ హెడ్.. ధాటిగా ఆడి 95 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో వైపు టెస్ట్ ఇన్నింగ్స్ ఆడిన లబుషేన్ 99 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో ఆసీస్ విజయం ఖాయమైంది. చివర్లో ట్రావిస్ హెడ్ ఔటైనా..మ్యాక్స్వెల్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

## ఈ పిచ్‌పై బ్యాటింగ్ కష్టం.. డ్యూపైనే మా ఆశలు!




అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్కు చాలా కష్టంగా ఉందని ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ తెలిపాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా అహ్మదాబాద్ వేదిక భారత్తో జరుగుతున్న మ్యాచ్లో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. దాంతో టీమిండియా 240 పరుగుల స్వల్ప లక్ష్యాన్నే నమోదు చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్ అనంతరం అధికారిక బ్రాడ్కాస్టర్తో మాట్లాడిన స్టార్క్.. డ్యూ రావడంపైనే తమ విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయని తెలిపాడు. 'పిచ్ బ్యాటింగ్కు చాలా కష్టంగా ఉంది. అందుకుతగ్గట్లు బౌలింగ్ చేసాం. అయితే సీమ్, స్వింగ్ బౌలింగుకు పెద్ద హెల్ప్ లభించలేదు. దాంతో విభిన్నమైన లెంగ్త్ను పరిశీలించాం. కమిన్స్, జోష్ హజెల్ వుడ్ అసాధారణంగా బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్ చివర్లో రివర్స్ స్వింగ్తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టారు. మేం భారత్ను తక్కువ స్కోర్కే కట్టడి చేశామని భావిస్తున్నాం. ఇదే ప్పి ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో రెండో ఇన్నింగ్స్లో బౌలింగ్ చేశాం. అప్పుడు డ్యూ వచ్చింది. ఈ పిచ్ బ్యాటింగ్కు ఏ మాత్రం అనుకూలం కాదు. డ్యూ వస్తేనే పరుగులు రాబట్టవచ్చు.'అని మిచెల్ స్టార్క్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఓపెనర్ శుభ్మన్ గిల్(4)తో పాటు కేఎల్ రాహుల్(66), మహమ్మద్ షమీ(6)లను స్టార్క్ పెవిలియన్ చేర్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, జోష్ హజెల్ వుడ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. గ్లేన్ మ్యాక్స్వెల్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు అనంతరం లక్ష్య చేధనకు దిగిన ఆసీస్.. మహమ్మద్ షమీ ధాటికి రెండో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది.

## కోహ్లీ, రోహిత్ కాదు.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అతనికే దక్కాలి: యువీ



ఈ వరల్ కప్లో భారత వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ అద్భుతంగా ఆడుతున్నాడు. భారత్ ఆడిన తొలి మూడు మ్యాచులకు దూరమైన అతను.. జట్టులో అడుగు పెట్టినప్పటి నుంచి ప్రతి మ్యాచులో రాణిస్తున్నాడు. ఇప్పటికి మూడుసార్లు ఐదు వికెట్లు తీసుకొని సత్తాచాటాడు. కేవలం ఆరు మ్యాచుల్లోనే 23 వికెట్లు తీసుకొని, ఈ టోర్నీలో టాప్ వికెట్ టేకర్గా నిలిచాడు. ఈ క్రమంలో అతనికే 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు ఇవ్వాలని టీమిండియా మాజీ లెజెండ్ యువరాజ్ సింగ్ చెప్పాడు. యువీ ఇలా చెప్పడం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే టోర్నీ టాప్ స్కోరర్గా ఉన్న విరాట్ కోహ్లీ, జట్టుకు అద్భుతమైన ఆరంభాలు అందిస్తున్న రోహిత్ శర్మను కాదని.. షమీకి ఈ అవార్డు ఇవ్వాలనడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. షమీ తనకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకున్నాడు. కివీస్తో జరిగిన సెమీఫైనల్లో అత్యద్భుత ప్రదర్శన చేశాడు. ఏకంగా 7 వికెట్లు తీసుకొని భారత్కు విజయాన్ని కట్టబెట్టాడు. షమీ సూపర్ పెర్ఫామెన్స్ వల్లనే భారత జట్టు ఫైనల్ చేరిందనేది కాదనలేని సత్యం. మిగతా బౌలర్లు తడబడుతున్న సమయంలో కూడా షమీ బంతితో చెలరేగడం గమనార్హం. ఆరో బౌలర్గా హార్దిక్ పాండ్యా ఉండటంతో భారత్ ఆడిన తొలి మూడు మ్యాచుల్లో షమీని తీసుకోలేదు. పాండ్యాకు గాయం అవడంతో ఆ తర్వాతి మ్యాచుల నుంచి షమీకి జట్టులో చోటు దక్కింది. అప్పటి నుంచి షమీ చెలరేగుతూనే ఉన్నాడు. 'భారత్ టీం బెంచ్ ఎప్పుడూ మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. హార్దిక్కు గాయం అవడం ఒకవిధంగా అదృష్టమనే చెప్పాలి' అని యువీ అన్నాడు. 'అయితే పాండ్యా స్థానంలో వచ్చిన షమీ ఎలా ఆడతాడో? అని అందరూ అనుమానం వ్యక్తం చేశారు. అతను వచ్చీరావడంతోనే స్టేజిపై మంటపెట్టాడు. అవుట్స్టాండింగ్ పెర్ఫామెన్స్తో చెలరేగాడు. అందుకే నన్నడిగితే ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డుకు మహమ్మద్ షమీనే అర్హుడు అని చెప్తా' అని యువీ పేర్కొన్నాడు.



మనం సినిమా

## ఓర చూపులతో మత్తెక్కిస్తున్న శృతి హాసన్..



శృతిహాసన్.. ఈ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు.. వరుస హిట్ సినిమాలతో దూసుకు పోతుంది.. ఈ ఏడాది అమ్మడుకు బాగా కలిసివచ్చింది.. సీనియర్ హీరోల సరసన జతకట్టి బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌ను తన ఖాతాలో వేసుకుంది.. ఈ ఏడాదిలో ఈమె నటించిన వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి సినిమాలు బ్లాక్ బస్టర్స్ అయిన సంగతి తెలిసిందే.. అయితే వెండితెరపైనే కాకుండా.. నిజజీవితంలో కూడా ఈ అమ్మడు కాస్త విభిన్నం.. తనకు నచ్చినట్లే ఉంటుంది.. ఎవరేమనుకున్న లెక్క చెయ్యదు.. సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటుంది.. హిట్ సినిమాలు ఉన్నా కూడా గ్లామర్ డోస్ పెంచుతుంది.. ఈ మధ్య కాలంలో హాట్ లుక్స్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ యువతను ఆకట్టుకుంటుంది.. నిత్యం రకరకాల ఫోటోలను, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది కాగా, తాజాగా ఈ అమ్మడు మరోసారి గ్లామర్ డోస్ పెంచుతూ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట కుర్రకారకు మతులు పోగొడుతున్నాయి.. శృతి హాసన్ ఎల్లే మ్యాగజైన్ కోసం డార్క్ థీమ్‌లో ఇచ్చిన ఫోజులు యువతని ఊరించే విధంగా ఉన్నాయి. శృతి హాసన్ తన పెదవుల సొగసుతో కుర్రాళ్ళని మంత్ర ముగ్దుల్ని చేస్తోంది.. డిఫరెంట్ డ్రెస్సులో ఓర చూపులతో మత్తెక్కిస్తున్న ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. కామెంట్స్‌ను కూడా అందుకుంటున్నాయి..

## సాయి పల్లవి ఆ రూల్ పక్కన పెట్టేస్తుందా..

ఇక ఆర్‌సీ16తో ఫ్యాన్సుకు పూనకాలే..!



సాయి పల్లవి.. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేని పేరు. ఎన్ని సినిమాలు చేసామన్నది కాదు.. ఎలాంటి లు చేసాం.. ఎంత గుర్తింపు తెచ్చుకున్నాం అనేది ముఖ్యం అంటుంది సాయి పల్లవి. అందుకే హిట్టు ఫ్లాపులతో పని లేకుండా ఈ బ్యూటీకి అంత క్రేజ్ ఉంటుంది. కొన్ని నెలలుగా లేవీ చేయట్లేదు సాయి పల్లవి. ఫిదా తర్వాత దాదాపు 30 సినిమాల ఆఫర్స్ వచ్చినా.. చాలా తక్కువ ఆఫర్స్ మాత్రమే ఓకే చేసింది ఈ భామ. సాయి పల్లవి.. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేని పేరు. ఎన్ని సినిమాలు చేసామన్నది కాదు.. ఎలాంటి సినిమాలు చేసాం.. ఎంత గుర్తింపు తెచ్చుకున్నాం అనేది ముఖ్యం అంటుంది సాయి పల్లవి. అందుకే హిట్టు ఫ్లాపులతో పనిలేకుండా ఈ బ్యూటీకి అంత క్రేజ్ ఉంటుంది. కొన్ని నెలలుగా లేవీ చేయట్లేదు సాయి పల్లవి. ఫిదా తర్వాత దాదాపు 30 సినిమాల ఆఫర్స్ వచ్చినా.. చాలా తక్కువ ఆఫర్స్ మాత్రమే ఓకే చేసింది ఈ భామ. తన నటనతోనే కు స్పెషల్ అట్రాక్షన్గా నిలవడం అనేది కేవలం సాయి పల్లవికి మాత్రమే చెల్లింది ఈ జనరేషన్లో. అలాంటి సెన్సేషనల్ ఇమేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ.. కెరీర్లో కొన్ని రూల్స్ ఫాలో అవుతుంది. ఆరేళ్ల కెరీర్లో ఇప్పటి వరకు వాటిని ఎప్పుడూ క్రాస్ చేయలేదు కూడా. అందులో మొదటిది గ్లామర్ షోకు దూరంగా ఉండటం అయితే.. రెండోది కారెక్టర్. కోట్లకు కోట్ల ఆఫర్ ఇచ్చినా కథ నచ్చకపోతే మొహం మీదే చెప్పేయడం సాయి పల్లవి స్టైల్. అందుకే డియర్ కామ్రేడ్, భోళా శంకర్ లాంటి సినిమాలకు మొహమాటం లేకుండా నో చెప్పింది ఈ బ్యూటీ. ఆమె జడ్జిమెంట్ కూడా ఈ సినిమాలకు నిజమే అయింది. ఇంకో విషయం ఏంటంటే తెలుగులో ఇప్పటి వరకు స్టార్ హీరోలతో నటించలేదు సాయి పల్లవి. తమిళంలో ధనుష్, సూర్య లాంటి స్టార్స్‌తో జోడీ కట్టినా.. టాలీవుడ్లో మాత్రం నాగ చైతన్య, నాని, రానా, శర్వానంద్ లాంటి మీడియం రేంజ్ హీరోలకే పరిమితమైంది. స్టార్ హీరోలు కూడా సాయి పల్లవి వైపు పెద్దగా చూడలేదు. అయితే ఇప్పుడు ఈ ఆఫర్ వచ్చింది. రామ్ చరణ్, బుచ్చిబాబు సినిమాలో ఈ భామనే హీరోయిన్‌గా తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పక్కా రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నాడు బుచ్చిబాబు. డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుంది. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఆర్‌సీ16 రాబోతుంది. ఇందులో చరణ్ డ్యూయల్ రోల్ చేయబోతున్నాడని తెలుస్తుంది. పీరియాడ్ బ్యాక్‌డ్రాప్‌లోనే రాబోతుంది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన కథతోనే వస్తుంది ఆర్‌సీ16. ఇదిలా ఉంటే ఈ చిత్రంలో హీరోయిన్ కారెక్టర్ కూడా కీలకంగా ఉండబోతుందని.. రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్స్ అయితే ఆ పాత్ర భారం మోయడం కష్టమని భావిస్తున్నాడు బుచ్చిబాబు. అందుకే సాయి పల్లవి వైపు చూస్తున్నాడాయన. ఇప్పటికే స్టోరీ కూడా చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది. కథ నచ్చితే కచ్చితంగా సాయి పల్లవి కూడా ఓకే చెప్పే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. రామ్ చరణ్, సాయి పల్లవి కాంబినేషన్ కలిస్తే బాగుంటుందని అభిమానులు కూడా చాలా కాలంగా వేచి చూస్తున్నారు. మరి చూడాలిక.. ఈ మెగా కాంబో వర్కవుట్ అవుతుందో లేదో..? తన రూల్స్ పక్కనబెట్టి ఫస్ట్ టైమ్ స్టార్ హీరోతో నటిస్తుందో లేదో..?

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.